


# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 123 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 22 అక్టోబర్ 2024 | వెల : 4/-




## దేశంలో మహిళలకు రక్షణ కరువైంది

- జమిలి ఎన్నికలు కాదు.. మహిళలకు రక్షణ కల్పించాలి
- దేశంలో మహిళలపై అత్యాచారాలు పెరిగాయి
- బాధితులకు న్యాయం సైతం అందటం లేదు
- సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్

భద్రాద్రి కొత్తగూడెం

దేశంలో మహిళలకు రక్షణ కరువైందని సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ అన్నారు. కొత్తగూడెం పట్టణంలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు ఐద్వా రాష్ట్ర మహాసభలు జరగనున్నాయి. ఈ సభలో ఇవాళ(సోమవారం) సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ పాల్గొన్నారు. రైతు రుణమాఫీ తరహాలో మహిళల మైక్రో ఫైనాన్స్ రుణాలు రద్దు చేసి ఆర్థిక పురోగతి కల్పించాలని - మిగతా3లో

# అమరులైన పోలీస్ కుటుంబాలకు రూ.కోటి పరిహారం

- దేశ ప్రజలు గుండెలపై చేయి వేసుకొని నిద్ర పోతున్నారంటే దానికి కారణం పోలీసులు
- ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ లాంటి సంస్థలను ఏర్పాటు చేసి దేశానికే ఆదర్శంగా నిలబడిన తెలంగాణా
- పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి
- హాజరైన రాష్ట్ర డీజీపీ జితేందర్ పోలీస్ ఉన్నతాధికారులు
- పోలీస్ అమర వీరుల కుటుంబాలు
- శాంతిభద్రతలు కాపాడటంలో పోలీసుల కృషిని ప్రజలు గుర్తించాలి
- క్రిమినల్స్ తో ఫ్రెండ్లీ పోలీస్ ఉండొద్దు.. కఠినంగా ఉండాలి..



హైదరాబాద్ అక్టోబర్ 21

దేశంలోని 140 కోట్ల ప్రజలు గుండెలపై చేయి వేసుకొని నిద్ర పోతున్నారంటే దానికి కారణం పోలీసులని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గోషామహల్ లో అమరవీరుల స్థూపానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళ్లర్పించారు..అనంతరం ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసులందరికి తెలంగాణ తరపున సీఎం రేవంత్ రెడ్డి.నివాళి అర్పించినట్లు తెలిపారు.. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే శాంతి భద్రతలు అత్యంత కీలకమన్నారు. శాంతిభద్రతలు లేని ప్రాంతంలో పెట్టుబడులు రావు.. తెలంగాణలో పోలీసులు అవసరమైతే తమ ప్రాణాలైనా వదులుతున్నారు కాని శాంతి భద్రతల్లో మాత్రం వైఫల్యం చెందకుండా కాపాడుతున్నారు.. వారికి అభినందనలు అమరులైన పోలీసుల కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకుంటాయనే విశ్వాసాన్ని ఈ కార్యక్రమం ద్వారా కల్గిస్తున్నామన్నారు. అమరులైన పోలీసులకు నివాళులర్పించడం ద్వారా - మిగతా3లో



## భారత రాజ్యాంగ నిర్మాణంలో సెక్యులరిజం కూడా భాగమే

- రాజ్యాంగ పీఠికలో ఉన్న సోషలిస్టు, సెక్యులర్ పదాలను పాశ్చాత్య దేశాల కోణంలో చూడాల్సిన అవసరం లేదు
- సామ్యవాదం అంటే అందరికీ అవకాశం ఇవ్వడమే అని
- సమానత్వం అన్న భావన ఉంటుంది
- లౌకికవాదం, సామ్యవాదం పదాలను రాజ్యాంగ పీఠికలో చేర్చడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంను ఆశ్రయించన ఎంపీ సుబ్రమణియం స్వామి





## అయోధ్య వివాద పరిష్కారం కోసం దేవుడ్ని ప్రార్థించా..

- జస్టిస్ చంద్రచూడ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- విశ్వాసం ఉంటే దేవుడు మార్గాన్ని చూపిస్తాడు
- తరుచూ కేసులు వస్తుంటాయి
- కానీ కొన్ని పరిష్కారం చూపలేనంత క్లిష్టంగా ఉంటాయి



## జీవో 29, 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తాం


- ఆ ఒక్క నిర్ణయం ప్రజల ఆర్థిక స్థితిని ఇబ్బందుల్లో పడేస్తుంది..
- విద్యుత్ బిల్లుల పెంపు ఆలోచనపై కేటీఆర్ సీరియస్
- జీవో 29పై తాము జూన్, జులై నుంచి మొత్తుకుంటున్నాం..
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు న్యాయం జరగాలని జీవో 55 తెచ్చాం
- ఓపెన్ కోటాలో కూడా రిజర్వ్‌డ్ వారికి అవకాశం కల్పించే విధంగా జీవో 55 తీసుకొచ్చాం.
- కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిందే నిరుద్యోగులు
- ఇప్పుడేమో వారిని జీవో 29 తీసుకొచ్చి మోసం చేస్తున్నారు
- ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

గ్రూప్-1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ పార్టీ చివరి వరకు పోరాడుతామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. జీవో 29, జీవో 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తామని, సమర్థవంతమైన న్యాయవాదితో వాదనలు వినిపిస్తామని కేటీఆర్ స్పష్టం - మిగతా3లో


## గడ్చిరోలి జిల్లాలో ఎన్‌కౌంటర్

- నలుగురు నక్సల్స్ హతం
- పోలీస్ సీ60 కమెండో టీమ్, సీఆర్‌పీఎఫ్ బృందం ఈ ఆపరేషన్
- కొప్రి అడవుల్లో నక్సలైట్లు సంచరిస్తున్నట్టు పోలీసులకు ఇంటెలిజెన్స్ సమాచారం



## సరిహద్దుల వివాదంలో కీలక పురోగతి

- వాస్తవాధీన రేఖ వద్ద పెట్రోలింగ్..
- భారత్, చైనా మధ్య కుదిరిన డీల్
- రెండు దేశాల సరిహద్దుల మధ్య ఉన్న అనేక సమస్యలను పరిష్కరించేందుకు కొన్ని వారాల నుంచి చర్చలు





## పోలీస్ రిక్రూట్‌మెంట్‌ను వేగవంతం చేస్తారా?

- చేతులు జోడించి డీజీపీని అభ్యర్థించిన సీఎం నితీశ్
- పోలీస్ రిక్రూట్‌మెంట్‌ను వేగవంతం చేయాలి
- పోలీస్ శాఖలో మహిళల సంఖ్యను 35 శాతానికి పెంచాలి
- శాంతిభద్రతల పరిస్థితిపై ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న నేపథ్యంలో హోం శాఖ కార్యదర్శి, డీజీపీని కోరిన సీఎం నితీశ్ కుమార్

# కొత్త అధ్యక్షుడు ఎవరు

బండి సంజయ్ మంచి ఊపు మీద ఉన్నప్పుడు ఆయనను తొలగించి కిషన్ రెడ్డికి బాధ్యతలిచ్చారు.

కేంద్ర మంత్రులుగా కిషన్ రెడ్డి , బండి సంజయ్ ప్రమాణాలు చేశాక కొత్త అధ్యక్షుడు వస్తారేమో అనుకన్నారు.

ఈ క్రమంలో అంతర్గత కలహాలు మాత్రం మీడియాకు ఎక్కుతున్నాయి.

హైదరాబాద్

తెలంగాణ బీజేపీ చుక్కాని లేని నావలా నడుస్తోంది. బండి సంజయ్ మంచి ఊపు మీద ఉన్నప్పుడు ఆయనను తొలగించి కిషన్ రెడ్డికి బాధ్యతలిచ్చారు. అప్పుడూ కిషన్ రెడ్డి కేంద్ర మంత్రే.. ఇప్పుడూ కేంద్రమంత్రే. ఆయన అప్పట్నుంచి పార్టీని పట్టించుకోలేకపోతున్నారు. మూడో సారి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర మంత్రులుగా కిషన్ రెడ్డి , బండి సంజయ్ ప్రమాణాలు చేశాక కొత్త అధ్యక్షుడు వస్తారేమో అనుకన్నారు. కానీ నెలలు గడుస్తున్నా హైకమాండ్ అధ్యక్షుడ్ని నియమించలేకపోయింది. పార్టీ కూడా స్తబ్దుగా మారిపోయిది. ఈ క్రమంలో అంతర్గత కలహాలు మాత్రం మీడియాకు ఎక్కుతున్నాయి. గ్రేటర్‌లో 48 కార్పోరేటర్ సీట్లు గెలిచిన బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఒక్క సీటే ఎందుకు గెలిచిందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ గళమెత్తడం బీజేపీలో సంచలనం అయింది. - మిగతా3లో



# అయోధ్య వివాద పరిష్కారం కోసం దేవుడ్ని ప్రార్థించా..

**ఢిల్లీ:** దేశ చరిత్రలో ఒక వివాదం శతాబ్దానికిపైగా నానుతూ వచ్చింది. చివరకు దేశ అత్యున్నత ధర్మాసనం తీర్పుతో సద్దుమణిగింది. అదే అయోధ్య రామజన్మ భూమిపై వివాదం. తీవ్ర ఉద్రిక్తతను రాజేసిన ఈ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ 2019లో తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అయోధ్యలో వివాదంలో ఉన్న భూమి రాములవారికి చెందిందేనని అయిదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం తీర్పు ఇవ్వడం, కేంద్ర ప్రభుత్వం రాముల వారి గుడి నిర్మాణానికి సిద్ధం కావడం, ఆలయ నిర్మాణం పూర్తి కావడం అన్ని చకచకా జరిగిపోయాయి. ఈ ఏడాది జనవరిలోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అయోధ్య ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. అయితే కీలక తీర్పు వెలువరించిన జస్టిస్ డీవై చంద్రచూడ్ తొలిసారిగా ఈ అంశంపై మాట్లాడారు. వివాదాలు అలుముకున్న ఈ కేసును డీల్ చేస్తున్నప్పుడు తనకు ఎదురైన అనుభవాలను మీడియాతో పంచుకున్నారు.

తన స్వగ్రామమైన మహారాష్ట్రలోని కన్హెర్సర్‌ను జస్టిస్ చంద్రచూడ్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయనకు సన్మాన సభ ఏర్పాటుచేశారు. రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదానికి పరిష్కారం కోసం తాను దేవుడిని ప్రార్థించానని, విశ్వాసం ఉంటే దేవుడు మార్గాన్ని చూపిస్తాడని జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. తరుచూ కేసులు వస్తుంటాయని, కానీ కొన్ని పరిష్కారం చూపలేనంత క్లిష్టంగా ఉంటాయన్నారు. అయోధ్య విషయంలోనూ అదే జరిగిందని తెలిపారు.

'మా వద్దకు తరచూ చాలా కేసులు వస్తుంటాయి. కానీ మేం





కొన్నింటికి ఒక్క పరిష్కారంతో రాలేం. అయోధ్యలోని రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదం కేసు విచారణ సమయంలో మూడు నెలల పాటు మాకు అలాగే జరిగింది. నేను భగవంతుడి ఎదుట నిలబడి పరిష్కారం చూపమని వేడుకున్నా' అని జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. తాను రోజూ దేవుడ్ని పూజిస్తానని ఆయన అన్నారు. భగవంతుడిపై నమ్మకం ఉంటే తప్పకుండా సమస్యకు పరిష్కారం చూపుతాడని తెలిపారు.

**కేసు పూర్వాపరాలివే..**

రామమందిరం-బాబ్రీ మసీదు వివాదంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 2019 నవంబరు 9న తీర్పు వెలువరించింది. దాదాపు 135 ఏళ్లుగా ఈ వివాదం కొనసాగుతుండగా.. సుప్రీం తీర్పు చారిత్రకంగా నిలిచింది. హిందూ, ముస్లింలకు మధ్య వివాదాస్పదంగా ఉన్న రెండున్నర ఎకరాల స్థలాన్ని హిందూ పక్షాలకు ధర్మాసనం అప్పగించింది. మసీదు నిర్మాణం కోసం ప్రత్యామ్నాయంగా ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయోధ్య రామజన్మ భూమిలో జనవరి 22న ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో రాములవారి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది. ఈ ఏడాది జులైలో సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ రామ్ లల్లా ఆలయానికి వెళ్లి, ప్రత్యేక పూజలు జరిపారు. నవంబర్ 10న జస్టిస్ చంద్రచూడ్ పదవీ విరమణ చేయనున్న విషయం తెలిసిందే. 135 ఏళ్ల వివాదాన్ని పరిష్కరించిన సందర్భంగా తాను ఎదుర్కొన్న అనుభవాలను సీజేఐ ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు.

# 427 కిలోల డ్రగ్స్ పట్టివేత..
# పోలీసుల అదుపులో ఓ వ్యక్తి

దేశంలో గత కొన్ని నెలలుగా పెద్ద ఎత్తున డ్రగ్స్ దందా వెలుగులోకి వస్తుంది. ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో 5 వేల కోట్ల విలువైన డ్రగ్స్ దొరికిన ఘటన మరువక ముందే, తాజాగా మరోకటి వెలుగులోకి వచ్చింది. గుజరాత్‌లోని భరూచ్ జిల్లాలోని అంక్లేశ్వర్ ఇండస్ట్రియల్ ఏరియాలోని ఓ ఫ్యాక్టరీ నుంచి నిషేధిత మెథాంఫెటమైన్, 427 కిలోల ఇతర డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత మెథాంఫెటమైన్ మొత్తం విలువ రూ.14 లక్షలు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఈ కేసులో ఒకరిని అరెస్టు చేశారు. అంక్లేశ్వర్ జీఐడీసీ ప్రాంతంలో ఉన్న అవసార్ ఎంటర్‌ప్రైజ్ నుంచి ఈ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు.

**ఇప్పటి వరకు**

ఈ పదార్థాలు నిర్ధారణ కోసం ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీకి పంపించారు. భరూచ్ జిల్లా సూరత్ పోలీసుల బృందం ఆదివారం రాత్రి ఫ్యాక్టరీపై దాడి చేసినట్లు స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ పోలీసు ఇన్‌స్పెక్టర్ ఆనంద్ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా రూ.14.10 లక్షల విలువైన 141 గ్రాముల ఎండీని స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు ఒకరిని అరెస్టు చేసినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం కేసు విచారణ కొనసాగుతోంది.

**దీనికి ముందు**

అంతకుముందు అక్టోబర్ 13న గుజరాత్ ఢిల్లీ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి అంక్లేశ్వర్‌లోని అవ్కార్ డ్రగ్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీ నుంచి రూ.5000 కోట్ల విలువైన 500 కిలోలకు పైగా కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ



ఘటన జరిగిన వారం తర్వాత, ఇక్కడ మరో దాడి జరిగింది. దీనికి కొద్ది రోజుల ముందు కూడా ఢిల్లీ పోలీసులు రాజధానిలోని గోదాముపై దాడి చేసి 562 కిలోల కొకైన్, 40 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీలోని రమేష్ నగర్‌లోని ఓ దుకాణంపై దాడి చేయగా, అక్కడ నుంచి 208 కిలోల కొకైన్ లభ్యమైంది. ఈ నిషేధిత డ్రగ్స్ అంకాలేశ్వర్‌కు చెందిన అవ్కార్ డ్రగ్స్ లిమిటెడ్ కంపెనీ నుంచి వచ్చిన ఫార్మా సొల్యూషన్ సర్వీసెస్ కంపెనీకి చెందినదని విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు. అయితే వరుసగా గుజరాత్, ఢిల్లీ వంటి ప్రాంతాల్లోనే ఈ డ్రగ్స్ దొరకడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. గుజరాత్ తీర ప్రాంతానికి చేరువలో ఉన్న క్రమంలో సులంభంగా దుండగులు అక్రమంగా డ్రగ్స్ రవాణా చేసి దేశంలో విక్రయించేందుకు సిద్ధమవుతున్నారని అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఎప్పటికప్పుడు సోదాలు చేస్తూ అధికారులను అప్రమత్తం చేసినట్లు ఉన్నతాధికారులు అంటున్నారు.

# ప్రజ్వల్ రేవణకు హైకోర్టులో చుక్కెదురు.. బెయిల్ నిరాకరణ

**బెంగళూరు:** అత్యాచారం, లైంగిక దాడి కేసులో జనతాదళ్ సెక్యులర్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు కర్ణాటక హైకోర్టులో సోమవారంనాడు ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీనికి ముందు సెప్టెంబర్ 19న రేవణ్ణ బెయిలు పిటిషన్‌పై తీర్పును సింగిల్ బెంచ్ జడ్జి నాగప్రసన్న రిజర్వ్ చేశారు. లైంగిక వేధింపులు, అత్యాచారం ఆరోపణలపై రేవణ్ణపై మూడు కేసులు నమోదయ్యాయి.

రేవణ్ణపై కేసుల నేపథ్యం

రేవణ్ణపై లైగింక వేధింపులు, అత్యాచారం కేసు గత ఏప్రిల్ 28న హసన్ జిల్లా హొలెనరసిపురలో నమోదైంది. ఏప్రిల్ 26న లోక్‌సభ ఎన్నికలకు ముందు ఒక వీడియో కూడా హల్‌చల్ చేయడంతో హసన్ నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్న రేవణ్ణ ఏప్రిల్ 27న జర్మనీ పారిపోయారు. దీంతో



ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్ ప్రత్యేక కోర్టు ఆయన అరెస్టుకు వారెంట్ జారీ చేసింది. ఇంటర్‌పోల్ సైతం బ్లూ కార్నర్ నోటీసు జారీ చేయడంతో రేవణ్ణ మే 31న జర్మనీ నుంచి తిరిగివచ్చారు. వెంటనే ఆయనను సిట్ అరెస్టు చేసింది. రేవణ్ణ తన ఇంట్లో గతంలో పనిచేసిన 47 ఏళ్ల మహిళపై లైంగిక వైధింపులకు పాల్పడ్డాడంటూ తొలి కేసు నమోదైంది. ఇందులో ఆయన పేరు రెండవ నిందితుడిగా ఉంది. ఆయన తండ్రి, స్థానిక ఎమ్మెల్యే హెచ్‌డీ రేవణ్ణ ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ప్రజ్వల్ రేవణ్ణపై రెండోకేసును మే 1న సీఐడీ నమోదు చేసింది. హసన్ జిల్లా పంచాయతీ మాజీ సభ్యురాలు ఒకరు తనపై రేవణ్ణ పలుమార్లు అత్యాచారం జరిపారంటూ ఆరోపించడంపై ఈ కేసు నమోదైంది. మైసూరులోని కేఆర్ నగరకు చెందిన మహిళపై హత్యాచారం చేశారంటూ రేవణ్ణపై మూడో కేసు కేఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో మే 2న నమోదైంది. లైంగిక వైధింపుల ఆరోపణలపైనే జూన్ 12 బెంగళూరు సీఐడీ అధికారులు జూన్ 12న నాలుగో కేసు సైతం నమోదు చేసారు.

# వాయనాడ్ ఉప ఎన్నిక కోసం.. 23న ప్రియాంక గాంధీ నామినేషన్

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా తొలిసారి ఎన్నికల్లో పోటీ సిద్ధమయ్యారు. సోదరుడు రాహుల్ గాంధీ రాజీనామా చేసిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికకు ఈ నెల 23న నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో ప్రియాంక గాంధీ సోమవారం సమావేశమయ్యారు. ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. కాగా, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ అధినేత్రి, తల్లి సోనియా గాంధీ, సోదరుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు కూడా ప్రియాంక గాంధీ నామినేషన్ కార్యక్రమానికి హాజరవుతారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కలెక్టర్ ఎదుట యూడీఎఫ్ అభ్యర్థిగా ఆమె నామినేషన్ దాఖలు చేస్తారని పేర్కొన్నారు. దీనికి ముందు ఉదయం 11 గంటలకు కల్పేట కొత్త బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు రాహుల్ గాంధీతో కలిసి ప్రియాంక గాంధీ రోడ్‌షో నిర్వహిస్తారని వెల్లడించారు. మరోవైపు 52 ఏళ్ల ప్రియాంక గాంధీ ఐదేళ్ల కిందట కాంగ్రెస్ క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. అయితే వాయనాడ్ నుంచి తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. జమ్ముకశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన కాంగ్రెస్ పార్టీ, ప్రియాంక గాంధీ విజయంతో దాని నుంచి బయటపడాలని, వయనాడ్ స్థానాన్ని నిలుపుకోవాలని భావిస్తున్నది.



## భారత రాజ్యాంగ నిర్మాణంలో సెక్యులరిజం కూడా భాగమే

**న్యూఢిల్లీ:** భారత రాజ్యాంగం మౌళిక రూపకల్పనలో.. లౌకికవాదం అనే భావన కూడా ఉన్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. లౌకికవాదం, సామ్యవాదం పదాలను రాజ్యాంగ పీఠికలో చేర్చడాన్ని సవాల్ చేస్తూ రాజ్యసభ ఎంపీ సుబ్రమణియం స్వామి అత్యున్నత న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో జస్టిస్ సంజీవ్ ఖన్నా, సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఇవాళ ఆ కేసును విచారించింది. భారత రాజ్యాంగంలో సెక్యులరిజం అనేది భాగమైందే అని సుప్రీంకోర్టు తెలిపింది. రాజ్యాంగ పీఠికలో ఉన్న సోషలిస్టు, సెక్యులర్ పదాలను పాశ్చాత్య దేశాల కోణంలో చూడాల్సిన అవసరం లేదని ధర్మాసనం పేర్కొన్నది. 42వ సవరణ ద్వారా ఆ రెండు పదాలను రాజ్యాంగంలో చేర్చారు. అయితే భారతీయ కోణంలో ఆ పదాలకు అర్థాలు భిన్నంగా ఉన్నట్లు ధర్మాసనం తెలిపింది. సామ్యవాదం అంటే అందరికీ అవకాశం ఇవ్వడమే అని, సమానత్వం అన్న భావన ఉంటుందని, దీన్ని పాశ్చాత్య కాన్సెప్ట్‌గా భావించవద్దు అని, భిన్నమైన అర్థాలు ఉంటాయని, అలాగే సెక్యులరిజం అన్న పదం కూడా భిన్నమైందని కోర్టు పేర్కొన్నది. ఈ కేసును మళ్లీ నవంబర్‌లో విచారించనున్నట్లు సుప్రీం ధర్మాసనం తెలిపింది.



## 'పోలీస్ రిక్రూట్‌మెంట్‌ను వేగవంతం చేస్తారా?'







**పాట్నా:** బీహార్ సీఎం నితీశ్ కుమార్ మరోసారి తనదైన శైలిలో వ్యవహరించారు. పోలీస్ రిక్రూమ్‌మెంట్‌ను వేగవంతం చేయాలంటూ చేతులు జోడించి డీజీపీని అభ్యర్థించారు. ఇది చూసి అక్కడున్న వారంతా షాక్ అయ్యారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కొత్తగా నియమితులైన 1,239 మంది పోలీసు అధికారులకు అపాయింట్‌మెంట్ లెటర్లను సీఎం నితీశ్ కుమార్ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడారు. పోలీస్ రిక్రూట్‌మెంట్‌ను వేగవంతం చేయాలని, పోలీస్ శాఖలో మహిళల సంఖ్యను 35 శాతానికి పెంచాలని హోం శాఖ కార్యదర్శి, డీజీపీని కోరారు. ఈ సందర్భంగా నితీశ్ కుమార్ చేతులు జోడించి డీజీపీ అలోక్ రాజ్ వైపు తిరిగి మాట్లాడారు. 'రిక్రూట్‌మెంట్‌ను మీరు త్వరగా పూర్తిచేస్తారా?' అని అడిగారు. బీహార్‌లో శాంతిభద్రతల పరిస్థితిపై ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, ఆ రాష్ట్ర డీజీపీ అలోక్ రాజ్‌తోపాటు ఆ వేదికపై ఉన్న వారు ఇది చూసి షాక్ అయ్యారు. డీజీపీ వెంటనే కుర్చీ నుంచి పైకి లేచి సీఎం నితీశ్ కుమార్‌కు సెల్యూట్ చేశారు. ఆ తర్వాత మైక్ వద్దకు వెళ్లి ఆయన మాట్లాడారు. 'గౌరవనీయులైన ముఖ్యమంత్రి ఆదేశాలను అమలు చేయడానికి బీహార్ పోలీసులు కట్టుబడి ఉన్నారు. మేం త్వరగా రిక్రూట్‌మెంట్ నిర్వహించి పటిష్టమైన శిక్షణ ఇస్తాం' అని అన్నారు. దీంతో 'ధన్యవాదాలు' అని సీఎం నితీశ్ కుమార్ బదులిచ్చారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## సరిహద్దుల వివాదంలో కీలక పురోగతి..

**న్యూఢిల్లీ:** తూర్పు లడాఖ్‌లోని వాస్తవాదీన రేఖ వద్ద పెట్రోలింగ్ నిర్వహించే అంశంలో భారతీయ, చైనా అధికారుల మధ్య జరిగిన చర్చలు సఫలమైనట్లు తెలుస్తోంది. పెట్రోలింగ్ అంశంలో ఓ డీల్ కుదిరినట్లు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రి తెలిపారు. భారత్, చైనా మధ్య వాస్తవాధీన రేఖ వెంబడి గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న ప్రతిష్ఠంభన, దీనిపై ఇరుదేశాల మధ్య జరుగుతున్న చర్చల్లో కీలక పురోగతి కనిపించింది. దీనిపై ఇరుదేశాలు ఒక ఒప్పందానికి వచ్చాయి. వాస్తవాధీన రేఖ వెంబడి పెట్రోలింగ్‌ను పునరుద్ధరించాలని ఇండియా-చైనా నిర్ణయించినట్టు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రి తెలిపారు. సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత కొన్ని వారాలుగా దౌత్య, సైనిక స్థాయిలో భారతదేశం-చైనా మధ్య చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఫలితంగా ఎల్ఓసీ వెంబడి పెట్రోలింగ్ ఏర్పాట్లపై ఒక అవగాహన కుదిరిందని తెలిపారు. బలగాల ఉపసంహరణ, పరిస్థితిని చక్కదిద్దేందుకు పెట్రోలింగ్ ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. రష్యాలో జరుగనున్న బ్రిక్స్ సదస్సుకు ప్రధానమంత్రి మోదీ వెళ్తున్న నేపథ్యంలో ఈ తాజా పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. బ్రిక్స్ సదస్సు సందర్భంగా మోదీ, చైనా ప్రధాని జిన్‌పింగ్ ద్వైపాక్షిక చర్చలు జరిపేందుకు సమావేశమవుతారనే ప్రచారం జరుగుతున్నప్పటికీ అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తూర్పు లడఖ్ సరిహద్దుల్లో 2020లో చైనా, భారత్ బలగాల మధ్య ఘర్షణ చోటుచేసుకున్నప్పటి నుంచి ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అప్పటి ఘర్షణలో 20 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోగా, చైనా వైపు నుంచి కూడా పలువురు సైనికులు మరణించారు. తాత్కాలికంగా బలగాలు వెనక్కి వెళ్లినప్పటికీ, రెండు పొరుగుదేశాల మధ్య సంబంధాలు ఉద్రిక్తత కొనసాగుతోంది. ఈ క్రమంలోనే సరిహద్దు సమస్యల పరిష్కారానికి కొన్ని వారులుగా భారత్-చైనా మధ్య చర్చలు జరుగుతున్నాయి.




## గడ్చిరోలి జిల్లాలో ఎన్‌కౌంటర్

గడ్చిరోలి: మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో సోమవారంనాడు ఎన్‌కౌంటర్ చోటుసుకుంది. పోలీసులకు, నక్సలైట్లకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగు నక్సలైట్లు హతమయ్యారు. ఒక పోలీసు గాయపడ్డాడు. భమ్రాగఢ్ తహసిల్‌లోని కొప్రి అడవుల్లో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్టు అధికారులు తెలిపారు. గడ్చిరోలి పోలీస్ సీ60 కమెండో టీమ్, సీఆర్‌పీఎఫ్ బృందం సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. కొప్రి అడవుల్లో నక్సలైట్లు సంచరిస్తున్నట్టు పోలీసులకు ఇంటెలిజెన్స్ సమాచారం రావడంతో సుమారు 60 మంది పోలీసు బలగాలు ఈ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకున్నాయి. ఈ క్రమంలోనే ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.

**లొంగిపోయిన నక్సల్స్ జంట**

కాగా, గడ్చిరోలి జిల్లాలో నక్సలైట్ల జంట లొంగిపోయినట్టు అధికారులు తెలిపారు. వీరిపై రూ.8 లక్షల రివార్డు కూడా ఉంది. లొంగిపోయిన నక్సలైట్లను ఆసిన్ రాజారామ్ కుమార్ (37) అలియాస్ అనిల్, అతని భర్య అంజు (28) అలియాస్ సోనియాగా గుర్తించారు. అనిల్ ఒడిశాలో మావోయిస్ట్ ప్రెస్ టీమ్ ఏరియా కమిటీ సభ్యుడిగా ఉన్నాడు. హర్యానాకు చెందిన ఆయన నకిలీ ఐడెంటిటీతో హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లా సమీపంలో ఉంటున్నాడు. ఇదే ప్రెస్ టీమ్ సభ్యురాలిగా ఉన్న జలే కూడా హిమాచల్‌లోనే ఉంటోంది. వీరిద్దరూ సీఆర్‌పీఎఫ్ అధికారుల సమక్షంలో గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయారు.

సూర్య తెలుగు దినపత్రిక
మంగళవారం 22 అక్టోబర్ 2024

# జీవో 29, 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తాం

-మొదటిపేజీ తరువాయి

చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. గ్రూప్-1 అభ్యర్థుల తరపున తమ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్.. పది మంది గ్రూప్-1 అభ్యర్థులతో కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమ పిటిషన్ తరపున కపిల్ సిబల్ బలమైన వాదనలు వినిపించారు. పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించలేదు. ఇవాళ పరీక్ష ఉంది కాబట్టి.. ఈ సమయంలో ఆపడం కరెక్ట్ కాదు. గ్రూప్-1 అభ్యర్థులు దాఖలు చేసిన రిట్ పిటిషన్ మీద హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు ఫలితాలను ప్రకటించొద్దని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. త్వరగా విచారణ జరిపి న్యాయం చేయాలని కూడా సుప్రీంకోర్టు చెప్పిందని కేటీఆర్ తెలిపారు.

**జీవో 29పై తాము జూన్, జులై నుంచి మొత్తుకుంటున్నాం..**

కేసీఆర్ నాయకత్వంలో జీవో 55 తీసుకొచ్చాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు న్యాయం జరగాలని జీవో 55 తెచ్చాం. ఓపెన్ కోటాలో కూడా రిజర్వ్‌డ్ వారికి అవకాశం కల్పించే విధంగా జీవో 55 తీసుకొచ్చాం. జీవో 29పై తాము జూన్, జులై నుంచి మొత్తుకుంటున్నాం. శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడారు. ప్రెస్‌మీట్ పెట్టి ఆర్ఎస్పీ, దాసోజు శ్రవణ్ పలుమార్లు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూర?పు వైఖరి వల్ల గందరగోళాల మధ్య పరీక్ష నిర్వహించారని కేటీఆర్ ధ్వజమెత్తారు.

జీవో 29 రాజ్యాంగ విరుద్ధం..

563 పోస్టులకు 30 వేల మంది పోటీ పడుతున్నారు. వారం రోజుల పాటు పరీక్షలు రాయాలి. మనసులో ఎంతో ప్రశాంతత ఉండాలి. కానీ ఈ ప్రభుత్వం వారిని హింసించింది. కోర్టులో కేసు ఉంది.. తెగేదాకా ఆగండి అంటే కూడా కనికరించలేదు. జీవో 29 రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తెలుగు అకాడమీ పుస్తకాలు ప్రామాణికం కాదంటే మేం ఎక్కడ చావాలి అని అడిగారు. పరీక్షలు ఎలా రాయాలని అడిగారు. కొంచెం వాయిదా వేయండని అడిగారు. ధర్నా లు, దరఖాస్తులు పెట్టుకున్నారు. కానీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. బలహీన వర్గాలను అణిచివేస్తోంది. జీవో 55కి తూట్లు పొడిచింది. తెలంగాణేతర పిల్లలకు ప్రయోజనం చేకూర్చేలా వ్యవహరిస్తోంది. హైకోర్టులో కూడా గ్రూప్-1 అభ్యర్థుల తరపున కొట్లాడుతాం. టాప్ లాయర్‌ను తీసుకొస్తామని కేటీఆర్ తెలిపారు.

తమ వంతు పోరాడుతాం..

కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిందే నిరుద్యోగులు. ఇప్పుడేమో వారిని జీవో 29 తీసుకొచ్చి మోసం చేస్తున్నారు. జీవో 46కు సంబంధించిన పిల్లల కోసం కూడా సుప్రీంకోర్టులో కొట్లాడుతాం. గ్రూప్-4లో బ్యాక్ లాగ్ పోస్టులు కానివ్వొద్దని కోరుతున్నారు. ప్రభుత్వానికి ఇంత బేషజం ఉండొద్దు. హైకోర్టులో సమర్థవంతమైన న్యాయవాదులను నియమించి తమ వంతు పోరాడుతాం. ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తప్పని హైకోర్టులో రుజువు చేపిస్తామన్న విశ్వాసం మాకుందని కేటీఆర్ పేర్కొన్నారు.

ఆ ఒక్క నిర్ణయం ప్రజల ఆర్థిక స్థితిని ఇబ్బందుల్లో పడేస్తుంది..

**విద్యుత్ బిల్లుల పెంపు ఆలోచనపై కేటీఆర్ సీరియస్ సరిహద్దుల వివాదంలో కీలక పురోగతి..**

ప్రజలపై భారీగా విద్యుత్ బిల్లుల పేరుతో భారం మోపనున్నట్లు తమకు సమాచారం అందిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. విద్యుత్ ఛార్జీలు పెంచాలంటూ 9 ప్రతిపాదనలు ఏవైతే డిస్కంలు చేశాయో వాటిని విరమించుకోవాలని ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిటీ ఛైర్మన్ గారిని కలిసి కోరామని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. ఇళ్లలో వాడుకునే కరెంట్‌కు సంబంధించి నెలకు రూ. 300 యూనిట్లు దాటితే ఫిక్స్‌డ్ ఛార్జీలను10 రూపాయల నుంచి ఏకంగా రూ. 50 పెంచాలని ప్రతిపాదన చేశారని అన్నారు. ఇది అతి ప్రమాదకరమైన ప్రతిపాదన అని.. ఈ ఒక్క నిర్ణయం మొత్తం ప్రజల ఆర్థిక పరిస్థితిని ఇబ్బందుల్లోకి నెడుతుందని వ్యాఖ్యానించారు. సామాన్యుల గృహాలకు సంబంధించి బలంగా, భారీగా విద్యుత్ బిల్లుల భారం పడుతుందని అన్నారు. పరిశ్రమలన్నింటినీ ఒకే కేటగిరీ అనే ప్రతిపాదన చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఇది చాలా అసంబద్ధమైన, సిల్లీ ఆలోచన. పరిశ్రమలకు తీవ్ర అన్యాయం చేసే నిర్ణయమని పేర్కొన్నారు. దేశంలో ఎప్పుడూ లేని విధంగా ఇలాంటి పిచ్చి ఆలోచన చేస్తున్నారని మండిపడ్డారు. పరిశ్రమలన్నింటికీ ఒకే టారిఫ్ చేసే విధంగా చేయడమంటే అది రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పారిశ్రామిక రంగం మందగమనంలో ఉందని తెలిపారు. ఫాక్స్ కాన్ సంస్థ కూడా తమ విస్తరణకు సంబంధించి ఏమీ చెప్పటం లేదన్నారు. మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రా అంటున్నారు.. కానీ మన తెలంగాణ పేరు చెప్పటం లేదని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేన్స్ సహా కొన్ని పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలిపోయాయని తెలిపారు. ప్రభుత్వ అసంబద్ధమైన నిర్ణయాల కారణంగానే ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయంపై కూడా ఈ ప్రభుత్వం ఏమీ మాట్లాడటం లేదని కేటీఆర్ అన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో ఇప్పటికే ప్రజలు విసిగిపోయి ఉన్నారని అన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కూడా డిస్కమ్‌లు చార్జీలు ప్రతిపాదించాయని తెలిపారు. ట్రూ అప్ ఛార్జీలు 12 వందల కోట్లు కావాలంటే అప్పుడు కేసీఆర్.. తామే భరిస్తామని చెప్పి ప్రజల మీద ఆ భారం పడనీయలేదని అన్నారు. విద్యుత్‌ను తాము కేవలం వ్యాపార వస్తువుగా చూడలేదని.. అది సామాన్యుడి జీవితంలో దైనందిక అవసరమని భావించామని తెలిపారు. అందుకే రాష్ట్రంలోని రైతులకు ఉచిత విద్యుత్ అందించామని.. 24 గంటల కరెంటు ఇచ్చామని పేర్కొన్నారు. నాయి బ్రహ్మణులు, రజకులకు ఫ్రీ కరెంట్, దళితులకు ఉచిత కరెంట్ ఇచ్చే ప్రయత్నం చేశామన్నారు.

రాష్ట్రం ఏర్పడిన నాడు 7 వేల మెగావాట్ల సామర్థ్యం ఉంటే దాన్ని 24 వేల మెగావాట్లకు తీసుకెళ్లామని తెలిపారు. విద్యుత్ ఛార్జీలను పెంచితే అది రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుందని అన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు అనేది రాష్ట్ర అభివృద్ధి అంశంతో ముడిపడి ఉన్నదని అన్నారు. సిరిసిల్లలో పవర్ లూమ్ పరిశ్రమ, కాటేదాన్‌లో పరిశ్రమలకు 50 శాతం సబ్సిడీ ఇచ్చామని.. ఈ ప్రతిపాదనలతో వారికి సబ్సిడీ లేకుండా పోతుందని తెలిపారు. అడ్డగోలుగా ఛార్జీలు పెంచుతామంటే అంగీకరించవద్దని ఈఆర్సీ ఛైర్మన్ ను కోరామని పేర్కొన్నారు. ఈ నెల 23న పబ్లిక్ హియరింగ్ లో పాల్గొనాలని ఈఆర్సీ ఛైర్మన్ కోరారని చెప్పారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ముందే ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ 23న హియరింగ్స్ లో మా వాదనలు వినిపిస్తామని చెప్పారు.

మా సోషల్‌మీడియాను ఏదో చేయడం కాదు..

**చేతనైతే శాంతి భద్రతలు కాపాడండి.. సీఎం రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం**

జర్నలిస్టులను అవమానించానంటూ తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జర్నలిస్టులకు పెద్ద ఎత్తున రాజకీయ అవకాశాలు కల్పించిందే బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో యాజమాన్యాలు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ.. జర్నలిస్ట్ లు తెలంగాణ కోసం ఎంతో కష్టపడ్డారని.. వారంటే బీఆర్ఎస్ కు ఎంతో గౌరవం ఉందని తెలిపారు. జర్నలిస్టులను నేను అవమానించానని అంటే అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నా అని వ్యాఖ్యానించారు. మా కళ్ల ముందే మూసీ పేరుతో ఇంత పెద్ద కుంభకోణం జరుగుతుంటే ప్రశ్నించవద్దా అని కేటీఆర్ నిలదీశారు. మూసీ విషయంలో మాకన్నా ఎక్కువ పోరాడాల్సిన బాధ్యత మీడియాదే అని స్పష్టం చేశారు.

# అమరులైన పోలీస్ కుటుంబాలకు రూ.కోటి పరిహారం

-మొదటిపేజీ తరువాయి

స్ఫూర్తిని నింపుతున్నాం..కె.ఎస్.వ్యాస్, పరదేశి నాయుడు, ఉమేష్ చంద్ర, కృష్ణ ప్రసాద్ లాంటి వందలాది మంది పోలీసు అధికారులు అమరులై శాంతి భద్రతలను కాపాడటంలో స్ఫూర్తిగా నిలిచారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడటంలో అమరులైన పోలీసులకు రాష్ట్రం ఘనమైన నివాళులు అర్పిస్తోంది..నేరగాళ్లు ఇప్పుడు సరికొత్త పద్ధతుల్లో వస్తున్నారు.. ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ లాంటి సంస్థలను ఏర్పాటు చేసి మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలబడింది..దేశంలోని పోలీస్ వ్యవస్థ కు తెలంగాణ పోలీస్ ఆదర్శంగా నిలబడింది..సమాజంలో వచ్చే మార్పులను పోలీసులు నిశితంగా గమనించాలి.. సైబర్ క్రైమ్స్ లో చదువుకున్న వారే ఎక్కువగా మోసం చేస్తున్నారు..క్షణికమైన వాటి కోసం సైబర్ క్రైమ్స్ వలలో పడుతున్నారు..సైబర్ క్రైమ్స్ కట్టడిలో తెలంగాణ పోలీసుల కృషిని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభినందించారు.పంజాబ్ లో యువత డ్రగ్స్ కు బానిస అయ్యారు.. ఆ రాష్ట్రం విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటోంది.. తెలంగాణలో గత పదేళ్లలో గంజాయి, హెరాయిన్, కొకైన్ లాంటి డ్రగ్స్ వినియోగం బాగా పెరిగింది.. పక్క రాష్ట్రాల నుంచి గంజాయిని రాష్ట్రంలోకి తీసుకువస్తున్నారు.. తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ను ఏర్పాటు చేసి డ్రగ్స్ ను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నాం..నార్కోటిక్ బ్యూరోకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది..డ్రగ్స్ నియంత్రణకు పోలీసు శాఖ తీవ్ర కృషి చేస్తోంది..హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది..ట్రాఫిక్ నియంత్రణలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను ఉపయోగించాలి..భావోద్వేగం, ఉన్మాదంతో కొందరు మందిరంపై దాడి చేయడం ద్వారా అలజడులు సృష్టిస్తున్నారన్నారు.తెలంగాణ ప్రజలు తెలివైన వారు..ఇలాంటి వాటి పైన అప్రమత్తంగా ఉండాలి.ముత్యాలమ్మ గుడి లో సంఘటన ఆందోళనకరం..వెంటనే నేరానికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయడం ద్వారా ఎవరినీ ఉపేక్షించమనే సంకేతాలను పోలీసులు ఇచ్చారు.. నేరాలకు పాల్పడే వారిని తామే శిక్షించాలని కొందరు ప్రయత్నిస్తున్నారు..నేరాలకు పాల్పడే వారిని శిక్షించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారు.. మొహర్రం, బక్రీద్, క్రిస్మస్, వినాయకచవితి, హనుమాన్ జయంతి వంటి ఉత్సవాల సమయంలో మౌలిక సదుపాయాలు లేకపోయినా పోలీసులు బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు.జీతం కోసమే పోలీసులు ఉద్యోగాలు చేయడం లేదు.. శాంతిభద్రతలు తమ బాధ్యతగా భావించి పని చేస్తున్నారు..ఇటీవల జరిగిన పోలీస్ నియామకంలో ఉన్నత విద్య అభ్యసించిన వారు కానిస్టేబుల్, ఎస్.ఐలుగా చేరారు .. గొప్ప లక్ష్యం కోసం యువత పోలీస్ జాబ్స్ లో చేరుతున్నారు. శాంతిభద్రతలు కాపాడటంలో పోలీసుల కృషిని ప్రజలు గుర్తించాలి.. క్రిమినల్స్ తో ఫ్రెండ్లీ పోలీస్ ఉండొద్దు.. కఠినంగా ఉండాలి..బాదితులతోఫ్లీగా డాలి..పోలీసులు ఆత్మగౌరవంతో తలెత్తుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ని 50 ఎకరాల్లో ప్రారంభించబోతున్నాం.విద్యతో పాటు స్పోర్ట్స్, గేమ్స్ ను ఇందులో ప్రవేశపెడతాం.. పోలీసు పిల్లల భవిష్యత్తు కు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది..ఒక్క శాతం కూడా తప్పు



జరగకుండా పోలీసులు సమన్వయంతో వ్యవహారించాలి..పోలీసులు సహనం కోల్పోకుండా ఓపికతో పనిచేయాలి..విధి నిర్వాహణ లో అమరులైన వారి కుటుంబాలకు పరిహారాన్ని పెంచుతున్నాం.సీనియర్ ఐపిఎస్ అధికారి రాజీవ్ రతన్ చనిపోతే ఆయన కుమారుడికి నిబంధనలు సడలించి గ్రేడ్ టు మున్సిపల్ కమిషనర్ గా అవకాశం ఇచ్చాం..పోలీసులపైన నాకు ప్రత్యేక అభిమానం ఉంది.. ఆత్మగౌరవంతోబతుకుదాం..పోలీసులు గొప్పగా మాట్లాడుకునేలా పనిచేయాలి.. ఛీత్కరించుకునేలా మన పనులు ఉండొద్దు.ఉన్నతాధికారులు పోలీస్ సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలి...పోలీసుల గౌరవాన్ని పెంచేలా చర్యలు ఉండాలి..ఇతరులకు ఖాకీలు ఆదర్శంగా ఉండాలి..

**అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం :**

శాంతి భద్రతలు, నిఘా విషయంలో తెలంగాణ పోలీసుల పాత్ర కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన అధికారులను గుర్తు చేసుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అమరులైన ఎస్సై, సీఐ కుటుంబాలకు రూ.కోటి 25 లక్షలు.. డీఎస్పీ, ఏఎస్పీ కుటుంబాలకు రూ.కోటి 50 లక్షలు.. ఎస్పీ, ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్ల పరిహారం ఇస్తామన్నారు. శాశ్వత అంగవైకల్యం పొందిన పోలీసులకు పరిహారం ఇస్తామని ప్రకటించారు.

"పోలీసు సిబ్బంది పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉంది. పోలీసులు, వారి కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించాలి. ఎవరి ముందో చేయి చాచే పరిస్థితి తెచ్చుకోవద్దని కోరుతున్నా. విమర్శలకు అవకాశం ఇవ్వొద్దని కోరుతున్నా. విధి నిర్వహణలో పోలీసులకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటాం. వారి ఖర్చులు, ఇతర ఏర్పాట్లకు నిధులు కేటాయిస్తాం. నేరగాళ్లు సరికొత్త విధానాలతో ముందుకొస్తున్నారు. పెరుగుతున్న ఆధునిక సాంకేతికత ద్వారా నేరాలు చేస్తున్నారు. తెలంగాణ పోలీసుల విధానాలను ఇతర రాష్ట్రాలు పాటిస్తున్నాయి. మన ఫోరెన్సిక్ ల్యాబ్ అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. మన సైబర్ క్రైమ్ విభాగం దేశంలోనే గొప్పదని కేంద్ర హోంశాఖ అభినందించింది. ఇవాళ డ్రగ్స్ మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. డ్రగ్స్ వల్ల పంజాబ్ అనేక కష్టాలు ఎదుర్కొంటోంది. మాదకద్రవ్యాల వినియోగం రాష్ట్రంలో క్రమంగా పెరుగుతోంది. వీటి నివారణకు రాష్ట్రంలో టీజీన్యాబ్‌ను ఏర్పాటు చేశాం. ఏఐ పరిజ్ఞానంతో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించేవారిని గుర్తిస్తున్నాం. నేరస్థులను కఠినంగా శిక్షించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. శాంతిభద్రతలను చేతుల్లోకి తీసుకోవద్దని ప్రజలను కోరుతున్నాం. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల సేవలు మరచిపోలేము. జీతం కోసం వారు పనిచేయడం లేదు. బాధ్యతాయుతంగా భావించి సేవలు అందిస్తున్నారు" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత: డీజీపీ జితేందర్

దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని డీజీపీ జితేందర్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు అమరులయ్యారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ పోలీసు శాఖ ముందు వరుసలో ఉందని వివరించారు.

## దేశంలో మహిళలకు రక్షణ కరువైంది

-మొదటిపేజీ తరువాయి

కోరారు. కొత్తగూడెంలో మహిళా ర్యాలీ కొత్త వెలుగులకు మార్గం కావాలని బృందా కారత్ సూచించారు. దేశంలో మైక్రో ఫైనాన్స్ ఇతర రుణ సంస్థల వేధింపులను కట్టడి చేసి మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు పెరిగాయని అన్నారు. బాధితులకు న్యాయం సైతం అందటం లేదని, దోషులకు శిక్షలు నామమాత్రమేనని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలపై వివక్ష, రాజ్యాంగంపై దాడి, అధిక ధరలతో పెను భారమవుతోందని చెప్పారు. జమిలీ ఎన్నికలు కాదు, జనాభాలో సగం మహిళలు, 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని బృందా కారత్ కోరారు.

**మహాసభలకు కొత్తగూడెం పట్టణం ముస్తాబు...**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) రాష్ట్ర నాలుగో మహాసభలకు భద్రాద్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణం ముస్తాబైంది. పట్టణంలోని కొత్తగూడెం క్లబ్‌లో సోమవారం ఈ మహాసభలు. ప్రారంభమయ్యాయి.. ఈ సందర్భంగా ఐద్వా జెండాలు, తోరణాలతో కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన కూడళ్లను అలంకరించారు. మహిళా ప్రదర్శన ప్రారంభమయ్యే పాత డిపో నుంచి విద్యానగర్ వరకు, బస్టాండ్ సెంటర్ నుంచి ప్రతినిధుల సభ జరిగే కొత్తగూడెం క్లబ్ వరకు జెండాలు, తోరణాలు, మహిళా అమరవీరుల ఫొటోలతో అలంకరణ చేశారు. స్ర్త

## దేశంలో మహిళలకు రక్షణ కరువైంది

-మొదటిపేజీ తరువాయి

కోరారు. కొత్తగూడెంలో మహిళా ర్యాలీ కొత్త వెలుగులకు మార్గం కావాలని బృందా కారత్ సూచించారు. దేశంలో మైక్రో ఫైనాన్స్ ఇతర రుణ సంస్థల వేధింపులను కట్టడి చేసి మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు పెరిగాయని అన్నారు. బాధితులకు న్యాయం సైతం అందటం లేదని, దోషులకు శిక్షలు నామమాత్రమేనని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలపై వివక్ష, రాజ్యాంగంపై దాడి, అధిక ధరలతో పెను భారమవుతోందని చెప్పారు. జమిలీ ఎన్నికలు కాదు, జనాభాలో సగం మహిళలు, 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని బృందా కారత్ కోరారు.

**మహాసభలకు కొత్తగూడెం పట్టణం ముస్తాబు...**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) రాష్ట్ర నాలుగో మహాసభలకు భద్రాద్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణం ముస్తాబైంది. పట్టణంలోని కొత్తగూడెం క్లబ్‌లో సోమవారం ఈ మహాసభలు. ప్రారంభమయ్యాయి.. ఈ సందర్భంగా ఐద్వా జెండాలు, తోరణాలతో కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన కూడళ్లను అలంకరించారు. మహిళా ప్రదర్శన ప్రారంభమయ్యే పాత డిపో నుంచి విద్యానగర్ వరకు, బస్టాండ్ సెంటర్ నుంచి ప్రతిల సభ జరిగే కొత్తగూడెం క్లబ్ వరకు జెండాలు, తోరణాలు, మహిళా అమరవీరుల ఫొటోలతో అలంకరణ చేశారు. ఈ మహాసభలకు తెలంగాణ వ్యాప్తంగా 600 మంది ప్రతినిధులు హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఈ బహిరంగసభకు దేశవ్యాప్తంగా పలు మహిళా ఉద్యమాలకు నాయకత్వం వహించిన మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందాకరత్, ఐద్వా జాతీయ అధ్యక్షురాలు పీకే. శ్రీమతి, ప్రధాన కార్యదర్శి మరియం, దావేలే వంటి ముఖ్యనేతలు విచ్చేశారు. ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హింస, వేధింపులు, కేంద్ర ప్రభుత్వ మనువాద భావజాలానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలన్నింటినీ ఈ మహాసభల్లో నాయకులు ప్రజలకు వివరించారు. మహాసభల నిర్వహణ కోసం ఇప్పటికే ప్రజా సంఘాల నాయకులతో కమిటీలు ఏర్పాటు చేశారు. ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు ఈ మహాసభల విజయవంతానికి కృషి చేయాలని ఐద్వా నాయకులు కోరారు.

## కొత్త అధ్యక్షుడు ఎవరు

ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనుకున్న పరిస్థితి నుంచి బీజేపీ 8 సీట్లకేపరిమితవడానికి కారణం ఏమిటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి ఓటు వేయకపోవడానికి బాధ్యులు ఎవరో తేల్చాలని ?యనంటున్నారు. ఆయన ఎవరిని టార్గెట్ చేశారన్న చర్చ జరుగుతోంది. మరో నేత ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి బీజేపీ ఆఫీసులో కాకుండా ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెట్టారు. పార్టీ కార్యాలయం, అసెంబ్లీ ఎల్పీలో ఆయనకు చాన్స్ ఇవ్వలేదని అందుకే ప్రెస్ క్లబ్‌లో పెట్టారని చెబుతున్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ఎంపీ అర్వింద్, డీకే అరుణ తదితరులు పోటీ పడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలు గడిచి దాదాపు 10 నెలలు అవుతున్నా కొత్త అధ్యక్షుడిని నియమించికపోవడంతో పార్టీల్లో స్తబ్దత ఏర్పడింది. ఏకాభిప్రాయం కుదరకనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి నియామకం ఆలస్యం అవుతోంది. మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి పార్టీకి సమయం ఇవ్వడం సాధ్యం కావడం లేదని.. ఇది పార్టీకి ఇబ్బందిగా మారింది. పార్టీ నాయకత్వం మార్చే వరకు బీజేపీలో విభేదాలు ఆగే పరిస్థితి కనిపించడం లేదు. హైకమాండ్ కు చెందిన వ్యక్తులు పలుమార్లు తెలంగాణ పర్యటనకు వచ్చినా ఓ నాయకుడ్ని ఖరారు చేయలేకపోయారు. నిజానికి కేంద్ర మంత్రివర్గం ఏర్పాటు చేసిన తర్వాత ఇక ఈటల రాజేందర్ ను అధ్యక్షుడిగా ప్రకటించడానికి రంగం సిద్ధమైపోయిందని అనుకున్నారు. కానీ అదంతా తేలిక కాదని వెంటనే అర్థమైపోయింది. ఆయనకు వ్యతిరేకంగా బలమైన లాబీనే ఉందని స్పష్టమయింది. మల్కాజిగి టిక్కెట్ ఆయనకు రాకుండా చాలా మంది ప్రయత్నించారు. అయితే బీజేపీ పెద్దలతో ఉన్న సన్నిహిత సంబంధాలతో ఆయన టిక్కెట్ తెచ్చుకోగలిగారు. బీసీ సీఎం నినాదం కూడా ఈటలే ఇప్పించారని అంటారు. అంతగా తనపై నమ్మకం పెట్టుకున్న హైకమాండ్ .. తనకు చీఫ్ గా చాన్స్ ఇస్తుందనిఅనుకుంటున్నారు. కానీ పరిస్థితి అలా లేదు. అందుకే ఆయన బీజేపీ పేరుతో కార్యక్రమాలకు పిలుపునివ్వకుండా బీజేపీ ఎంపీగానే ప్రజల్లోకి వెళ్తున్నారు. మూసీ విషయంలో ఆయన సొంతంగానే పర్యటించారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అయినా త్వరలో అధ్యక్షుడ్ని నియమించాలని బీజేపీ క్యాడర్ కూడా కోరుకుంటోంది.

## ఆ నలుగురికి ఎన్నికలు పరీక్షే

**కరీంనగర్ :** లోక్‌సభ ఎన్నికల తరువాత.. తెలంగాణలో మరో ఎన్నిక రానుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వేడి మొదలైంది. ఇప్పటికే.. ముఖ్య నేతలు రంగంలోకి దిగారు. గెలిచే అభ్యర్థులపై దృష్టి పెట్టారు. ఈ ఎన్నికలను మూడు ప్రధాన పార్టీలకు అత్యంత కీలకంగా మారనున్నాయి. పార్టీలతో పాటు.. నలుగురు నేతలకు మాత్రం ఈ ఎన్నికలు సవాలుగా మారనున్నాయి. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు.. ఫిబ్రవరి చివరి వారంలో జరగనున్నాయి. వచ్చే ఏడాది జనవరి మొదటి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. పార్లమెంట్ ఎన్నికల తరువాత ఎన్నిక జరుగుతుండటంతో అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఈ ఎన్నిక అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్, బీజేపీకి అత్యంత కీలకంగా మారాయి నలుగురు కీలక నేతలకు ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి.. ప్రభుత్వంలో నెంబర్ 2 గా ఉండే మంత్రి శ్రీధర్ బాబు, ఎప్పుడు దూకుడుగా ఉండి ప్రతిపక్షాలపై ఫైర్ అయ్యే మరో మంత్రి పొన్నం ప్రభాకర్ తోపాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు ఈ ఎన్నికలు చాలా కీలకం. ఈ నలుగురు కూడా రాష్ట్రంలో కీలక నేతలుగా ఉన్నారు. దీంతో ఈ ఎన్నికపై ఇప్పటి నుంచే ఫోకస్ పెట్టారు. ఉత్తర తెలంగాణ జిల్లాలో ఎన్నికలు జరుగుతుండటంతో ఇక్కడ మూడు పార్టీలు బలంగా ఉన్నాయి. అధికార పార్టీ ఇక్కడ మెజారిటీ సీట్లు సాధించింది. అదే విధంగా బీఆర్ఎస్, బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చింది. బీజేపీ రాష్ట్రంలో 8 సీట్లు గెలిస్తే.. ఈ జిల్లాల నుంచే 7 చోట్ల విజయం సాధించింది. పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం.. బీజేపీదే పైచేయి సాధించింది. కరీంనగర్, మెదక్, నిజమాబాద్, ఆదిలాబాద్ ఎంపీ స్థానాలను కమలం పార్టీ గెల్చుకోగా, పెద్దపల్లి స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకుంది. బీఆర్ఎస్ గట్టి పోటీ ఇవ్వలేకపోయింది.ఇప్పుడు మారిన పరిస్థితిల్లో మరోసారి త్రిముఖ పోటీ ఏర్పడింది. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఈ ఎన్నికలపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. పట్టభద్రుల ఓటర్ల నమోదు చేయించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నారు. కాంగ్రెస్ సానుభూతి పరులను ఓటరుగా నమోదు చేయాలని కోరుతున్నారు. ఈ నాలుగు జిల్లాలో ఇప్పటి నుంచే బలమైన నేత కోసం అన్వేషణ మొదలు పెట్టారు. ఈ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ బలంగా ఉన్నాయి. ఈ రెండు పార్టీలను ఎలా ఎదుర్కోవాలనే దానిపై చర్చిస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు, ముగ్గురు పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే.. వాటిని బయటకు లీక్ చేయడం లేదు అధికారపార్టీ.ఇదిలావుంటే, బీఆర్ఎస్. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటును

# సౌత్ కొరియా - సియోల్‌ను మంత్రులు పొంగులేటి, పొన్నంలతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే








**టి.ప్రకాష్‌గౌడ్**

**రాజేంద్రనగర్,అక్టోబర్ 21** చెత్తను రీ సైకిల్ చేసి విద్యుత్‌గా మార్చే వేస్ట్ టు ఎనర్జీ కేంద్రాలను తెలంగాణలోనూ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పొన్నం ప్రభాకర్ లు అన్నారు.సౌత్ కొరియా-సియోల్ ను వారు ఈ మేరకు సందర్శించి వాటి ఆవశ్యకతను అక్కడి అధికారుల ద్వారా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చెత్తను పునర్వినియోగించి విద్యుత్‌ను తయారు చేసేలా చొరవ చూపుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మేరకు పరిశోధనలు చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యేలు టి.ప్రకాష్ గౌడ్,కాలె యాదయ్య,మల్‌రెడ్డి రంగారెడ్డి,మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతరెడ్డి, అధికారులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మధుబన్ కాలనీలో ఫుట్ పాత్ లపై ఆక్రమణలు తొలగించాలి..



సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ కు వినతి పత్రం అందజేసిన అసోసియేషన్ సభ్యులు..





**రాజేంద్రనగర్,అక్టోబర్ 21** మధుబన్ కాలనీ ప్రధానరహదారిలోని ఫుట్ పాత్లపై అక్రమంగా వెలసిన డబ్బాలను తొలగించాలని మధుబన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు డీవీ.కుమార్ ఆధ్వర్యంలో సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు.ప్రతి సోమవారం జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో ప్రజా సమస్యలపై ప్రజావాణి కార్యక్రమం చేపడుతున్న జీహెచ్ఎంసీకి సోమవారం పలు రకాల సమస్యలను అధికారుల దృష్టికి వచ్చాయి. అదే క్రమంలో మధుబన్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డుకు ఇరువైపుల అక్రమంగా డబ్బాలను వేసి ఆర్టీసీ బస్సుల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు.కనీసం ద్విచక్ర వాహనాలు నడువడానికి ప్రధాన రహదారి పూర్తి చిన్నదిగా మారిందన్నారు.బస్సులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బస్సు డ్రైవర్లు వాపోతున్నారు.కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని డిప్యూటి కమీషనర్ కె.రవి కుమార్ కు వినతి పత్రం అందజేశారు.స్పందించిన కమీషనర్ తొందరలో ఫుత్ పాత్లపై ఉన్న అక్రమాలను తొలగిస్తామని హామి ఇచ్చారు.డీసీకి వినతి పత్రం అందజేసిన వారిలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్,దిలీప్ భరత్,కిషోర్, వల్లబ్ ఉదయ్,సతీష్ ఉన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పర్మనెంట్ వేతనాలు చెల్లించాలి

**టిఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి టి.మణిరాంసింగ్**

**బెల్లంపల్లి,అక్టోబర్21(సూర్యారేఖ)** సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలు జరిగి 10 నెలలు గడుస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు హామీలు ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని సింగరేణి కాలర్స్ లేబర్ యూనియన్ టిఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి మనిరామ్ సింగ్ తెలిపారు.అలాగే సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తెలంగాణ రాష్ట్రం వస్తే మా వేతనాలు పెరుగుతాయని,పర్మిట్ చేస్తారని ఆశించిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు గతంలో పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం మొండి చేయి చూపిందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనైనా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఔట్సోర్సింగ్ కార్మికులకు గుర్తించుకోవాలని కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం 18 రోజుల సమ్మెలో పాల్గొని నష్టపోయిన కాంట్రాక్ట్ కార్మికులు నిరాశ నిస్పృహలో ఉన్న నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.వేతనాల పెంపు కనీసం నెలకు రూ.26000 తగ్గకుండా జీవో చేయాలని,వారికి వేతనాల పెంపు కూల్ ఇండియాలో అమలవుతున్న ఫస్ట్ క్యాటగిరి వేతనాలను ఇప్పించే విధంగా చర్యలు తీసుకోని, కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. దసరా పండగ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేలు లాభాల వాటా ప్రకటించినప్పటికీ కొంతమంది కాంట్రాక్ట్ కార్మికులకు కాంట్రాక్టర్లు లాభాల వాటా డబ్బులు చెల్లించలేదని,వెంటనే సింగరేణి యజమాన్యం అట్టి కాంట్రాక్టర్ల మీద చర్య తీసుకుని కాంట్రాక్ట్ కార్మికులకు డబ్బులు చెల్లించే విధంగా యజమాన్యం చొరవ చూపాలని తెలిపారు.పిఎల్ ఆర్ దీపావళి బోనస్ కూడా పెర్మనెంట్ కార్మికులతో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా చెల్లించాలని,బొగ్గు నిక్షేపాలు అయిపోయిన ఏరియాలలో




ఖాళీగా ఉన్న కోటర్స్ విద్య వైద్యం వారి కుటుంబాలకు అందించాలని సింగరేణి యజమాన్యానికి టిఎన్ టియుసి డిమాండ్ చేశారు. లేకపోతే టిఎన్ టియుసి ఆధ్వర్యంలో అన్ని ఏరియాలలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.బెల్లంపల్లి టిఎన్టియుసి ఆఫీసు నందు జరిగిన సమావేశంలో టి.మణి రామ్ సింగ్,సింగరేణి ప్రధాన కార్యదర్శి గద్దెల నారాయణ,ఉపాధ్యక్షులు కే. నారాయణ, బొల్లు మల్లయ్య,పుల్లూరు భూషణ్, మాసాడి గోపాల్, బి.సత్యనారాయణ,డి.పోశం, కొంతం యాదగిరి,ఎండి హసన్ నవీన్,పాండే ఓదేలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి..








**బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్**

**బెల్లంపల్లి,అక్టోబర్ 21(సూర్యరేఖ)** విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగం మరువలేనిదని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ అన్నారు.సోమవారం రామగుండం కమిషనరేట్ పరిదిలో గల మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ పోలిస్ గౌరవందనం తీసుకుని,వివిధ సంఘటనలో తీవ్రవాదులతో అసాంఘిక శక్తులచే పోరాడి అసువులు బాసిన అమరవీరుల పేర్లను స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ.. అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ...పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని, ఆనాటి వారి ప్రాణత్యాగాల వలననే నేడు మనందరం సుఖ:సంతోషాలతో ఉండగలుగుతున్నామన్నారు.ఎలాంటి విపత్కర పరిస్థితిలోనైనా పోలీసు శాఖ ఎదురు నిలబడి, పోరాడటం జరుగుతుందని, అలాంటి పోలీసుల సేవలు మనందరి మదిలో చిరస్మరణీయన్నారు. గడిచిన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడంలో పోలీసుల పాత్ర కీలకం అన్నారు.పోలీసు అమరవీరుల వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని,దేశ రక్షణలో ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు.సంస్మరణ దినోత్సవం రోజున మృతి చెందిన పోలీసు కుటుంబాల సభ్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. తీవ్రవాదం ఎక్కువగా ఉన్న సమయంలో అమరులు చేసిన ప్రాణత్యాగం ఫలితంగా మనం స్వేచ్ఛగా ఉన్నామని,వారి పోరాట పటిమను కొనసాగించాల్సిన అవసరం ఉన్నదని ఈ సందర్భంగా ఎసిపి తెలిపారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి,బెల్లంపల్లి సబ్ డివిజన్ సిఐలు,ఎస్ఐలు,మందమర్రి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

### మందమర్రి పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ లో వాలీబాల్ కోర్టు ప్రారంభం ..

పోలీస్ అమరవీరల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మందమర్రి పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టు బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ ప్రారంభించారు. అనంతరం సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో వాలీబాల్ అడినారు.మానసిక ఉల్లాసానికి క్రీడలు చాలా ముఖ్యంఅని ఈ సందర్భంగా ఎసిపి తెలిపారు.

## బెల్లంపల్లిలో నూతన కూరగాయల మార్కెట్ లో ప్రారంభమైన విక్రయాలు..



**బెల్లంపల్లి,అక్టోబర్ 21(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని నూతన కూరగాయల మార్కెట్ లో సోమవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో వ్యాపారస్తులు విక్రయాలు ప్రారంభించారు.ఎవరికి కేటాయించిన స్టాల్స్ లో వారు కూరగాయల విక్రయాలు నిర్వహిస్తున్నారు.రోడ్లపై కూరగాయల విక్రయాలు జరగకుండా పలు చర్యలు తీసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.ఇకనుండి రోడ్లపై అమ్మకాలు జరిపితే వెయ్యి రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కు సన్మానించిన

**కోటపల్లి మండలం నాయకులు**



**బెల్లంపల్లి,అక్టోబర్ 21(సూర్యరేఖ)** భీమారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం చెన్నూర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మెండే మలేష్ యాదవ్ అధ్యక్షతన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కి రెండవసారి గౌరవ డాక్టరేట్ రావడం సందర్భంగా రాష్ట్ర నాయకులు అక్కల మధుకర్ యాదవ్,కోటపల్లి మండల అధ్యక్షులు మద్దూరి గట్లయ్య యాదవ్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు సల్పాల సంతోష్ యాదవ్,మండల ఉపాధ్యక్షులు అశోక్ యాదవ్, డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ లు షాలువతో ఘనంగా సత్కరించి సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ...గొల్ల కురుమలు సంఘటితంగా పనిచేసే హక్కుల సాధన కోసం కృషి చేయాలని తెలిపారు.ఈనెల 27న హైదరాబాద్ ఇంద్ర పార్క్ సమీపంలో ఎన్టీఆర్ స్టేడియంలో జరగబోయే యాదవుల ప్రత్యేక సదర ఉత్సవాలు మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్ యాదవ్ అధ్యక్షతన జరుగుతుందని దానికి ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్,తేజస్విని యాదవ్, మంత్రులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు.ఈ సదరు ఉత్సవాలని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నేషనల్ ఉమేన్ రైట్స్ కాంజిల్ (ఎన్డ్జీవో) మంచిర్యాల జిల్లా ఉప అధ్యక్షులు బోయిని శ్రీనివాస్ యాదవ్,బీమారం నియోజకవర్గం ఊప అధ్యక్షులు కేశవేణ సత్యనారాయణ యాదవ్,చెవ్వ శివాయాదవ్, తిరుపతి యాదవ్,శ్రీనివాస్ యాదవ్,నాయకులు పాల్గొన్నారు.

## క్రీడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలి..

**నందివనపర్తిలో విజయవంతంగా ముగిసిన క్రికెట్ పోటీలు..**

**యువకులంతా కలిసికట్టుగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి..**

**ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలి..**




**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 21(సూర్యరేఖ)** యువత చెడు అలవాట్లకు పోయి తమ బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని ఉద్దేశంతో యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో దసరా ఉత్సవాలు సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని ఉద్దేశంతో నందివనపర్తి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ కి మొదటి బహుమతి నూకం కృష్ణ,రెండవ బహుమతి కొండాపురం నాగరాజు,మూడో బహుమతి బండి సర్దార్ వల్లభాయ్ పటేల్ బహుమతుల ప్రధానోత్సవం అందజేయడం జరిగింది.ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరాలని యువతకు సూచించారు. యువతకు చదువులతో పాటు క్రీడలు కూడా ముఖ్యమే అన్నారు.ఇలాంటి క్రీడలు నిర్వహించడం వల్ల యువతలోని నైపుణ్యాలను బయటకు తీయవచ్చని తెలిపారు.గెలుపోటములు ఆటలో సహజం అన్నారు. ఎప్పుడు కూడా ఆటల,పోటీలలో ఓటమిని కూడా గెలుపుగా స్వీకరించాలని యువతకు సూచించారు.యువత అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.యువకులంతా కలిసికట్టుగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఆటల,పోటీలు యువత మధ్య స్నేహ,సంబంధాలను పెంపొందిస్తాయని అన్నారు.వివిధ జట్ల మధ్య ఐక్యత పెరిగి స్నేహం మరింత బలపడుతుందని అన్నారు. యువత క్రీడలను అలవాటు చేసుకుంటే ఆరోగ్యంతో పాటు తెలివి,తేటలు పెరుగుతాయన్నారు.జీవితంలో చదువు ఎంత ప్రాముఖ్యమో,క్రీడలు కూడా అంతే ప్రాముఖ్యం అన్నారు.క్రీడలతో యువత క్రమశిక్షణతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకునే వెసులుబాటు కలుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు వ్యసనాల వైపు పోకుండా ఇలాంటి క్రీడలు దోహదపడతాయని అన్నారు.ఎప్పటికప్పుడు క్రీడల పట్ల శ్రద్ధ చూపడం వల్ల అనేక రుగ్మతల వల్ల నుంచి బయట పడే అవకాశం లభిస్తుందన్నారు.ఈ మధ్యన యువత చెడు అలవాట్లకు,మద్యానికి, డ్రగ్స్ కు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.యువత ఆ చెడు అలవాట్ల వైపు పోకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలని కోరారు.గ్రామంలోని యువతను అన్ని విధాలా ప్రోత్సహిస్తానని చెప్పారు.క్రీడాకారులకు,యువతకు తమ వంతు సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.ఈ క్రీడా టోర్నమెంట్ కి ఇంత పెద్ద ఎత్తున ఆదరించిన యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మొదటి బహుమతి విక్రమ్ టీం,రెండో బహుమతి వెంకటేష్ టీం,మూడో బహుమతి శంకర్ టీంలకు ఆర్గనైజర్స్ బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, ఆర్గనైజర్స్ ,పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# రైతులకు రైతుబంధు ఇవ్వాలని.. బీఆర్ఎస్ పార్టీ నాయకుల ధర్నా..





**రైతుబంధు రాకపోయే.!**

**కల్యాణ లక్ష్మి పెండ్లిలకు తులం బంగారం ఏమాయే..!**

**ప్రతి మహిళలకు రూ 2500 అసలుకే లేదాయే.?**

**కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు**

**కొల్చారం,అక్టోబర్ 21(సూర్యరేఖ)** కల్లబొల్లి మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయలేదని కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. రైతులకు రైతు భరోసా ఇవ్వాలని మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలో మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మెదక్ - హైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారి పై ధర్నా నిర్వహించి,కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...రైతు రాజ్యమా రాక్షస రాజ్యమా.. రైతుబంధు రాకపోయే..కల్యాణ లక్ష్మి పెళ్లిళ్లకు తులం బంగారం ఏమాయె..మహిళలకు రూ.2500 అసలుకే లేదాయే..అని నినాదాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో రైతులను మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కల్యాణ లక్ష్మి ఆడపిల్ల పెళ్లి అయితే ఒక్క లక్ష ఒక్క వెయ్యి పదహారు రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పటికి ఒక్క మహిళలకు కూడా ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒక మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు మహిళలకు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు.అనంతరం కొల్చారం తాహసిల్దార్ గఫర్ మియాకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కొల్చారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా,డిసిసి మాజీ చైర్మన్ ఎస్.నరేందర్ రెడ్డి,డిసిసి వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, సీనియర్ నాయకులు సంతోష్ కుమార్,కాశీనాథ్,ముత్యం ప్రవీణ్ కుమార్,మండల యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు, రవితేజ రెడ్డి, బాగారెడ్డి, వేమారెడ్డి,చిన్న ఘనపూర్ మాజీ సొసైటీ చైర్మన్ రంగారెడ్డి, సోమ నర్సింలు,ఆరే రవీందర్,నెల్లి కిష్టయ్య,రత్నయ్య, ఆంజనేయులు తలారి దుర్గేష్ కొల్చారం మండలం మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


# జానకిరామ్ కు అరుదైన డాక్టరేట్ గౌరవ పురస్కారం..

**కొల్చారం,అక్టోబర్ 21(సూర్యరేఖ)** మానవతావాది..అందరి ఆత్మీయుడు, ప్రేమస్వరూపుడు,ప్రముఖ సమాజ సేవకుడు తూప్రాన్ ముద్దుబిడ్డ జానకిరామ్ కు అరుదైన డాక్టరేట్ గౌరవ పురస్కారంను అమెరికా బర్కెల్ లోని తియోలాజికల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ దీపక్ సామాజిక సేవను గుర్తించి డాక్టరేట్ పురస్కారం ప్రకటించారు.ఈ మేరకు ఆదివారం ఫెడ్రిడ్ చేతులమీదుగా సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ దీపక్ ఫ్రెడిడ్,డాక్టర్ వెంకటస్వామిల చేతుల మీదుగా అందుకున్న డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ...నా జీవితంలో మరువలేనిది,ఇది ఒక గొప్ప సువర్ణ అవకాశం అని అన్నారు.ఇందుకు ప్రోత్సహించిన డాక్టర్ వెంకటస్వామి, డాక్టరేట్ ప్రదానం చేసిన డాక్టర్ దీపక్ ఫీడ్రిడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ దీపక్ ఫెడ్రిడ్ మాట్లాడుతూ...గౌరవ డాక్టరేట్ ఒక నిర్దిష్ట రంగానికి, సమాజానికి విశిష్ట సేవలు అందించి, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న మహనీయుని తెలిపారు.ఆయన అందించిన సహకారాన్ని గౌరవించే మార్గంగా డాక్టరేట్ ను జానకిరామ్ గారికి ఇవ్వబడిందనీ తెలిపారు.గౌరవ డాక్టరేట్ గ్రహీత జానకిరామ్ చేసిన సమాజ సేవకు గుర్తింపుగా అధికారికంగా అందించ బడిందన్నారు. ఉన్నత విద్యా అర్హతను కలిగిఉన్నారు.స్టింగర్, మండల రిపోర్టర్,స్టాఫ్ రిపోర్టర్,ప్రధాన సంపాదకులు,ఎడిటర్,సి.ఈ.ఓ గా అంచలంచలుగా ఒక్కో మెట్టు ఎక్కుతూ ఓ దిన పత్రికకు చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ జానకిరామ్ అన్ని రంగాల్లో రాణించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో స్వయం సేవక్,ఘట నాయకులు,ముఖ్యశిక్షక్, ఓ.టి.సి ప్రథమ వర్ష పూర్తి చేసి సమాజ నిర్మాణానికి కృషి చేశారు.అంతే కాకుండా ప్రముఖ ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్ లో చేరి క్లబ్ ప్రెసిడెంట్,జోన్ చైర్మన్,డిస్ట్రిక్ట్ చైర్మన్ లుగా వేల సంఖ్యలో సేవా కార్యక్రమాలు చేపట్టారనీ తెలిపారు.కరోనా సమయంలో నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, మాస్క్ లు,మందులు అందించిన సేవాతత్పరుడన్నారు.కరోనా సమయంలో జాతీయ రహదారి బైపాస్ రోడ్డు గుండా కాలి నడకన వెళుతున్న వారికి కాళ్ళకు బొబ్బలు రావడంతో చెల్లించి 500 పాదరక్షలు (చెప్పులు) పంపిణీ చేశారు. ఆకలితో అలమిటించిన వారి ఆకలి తీర్చడానికి భోజనం,పులిహోర ప్యాకిట్లు,త్రాగు నీటి సౌకర్యంతో పాటు ఉచిత వైద్య సేవలు అందించి సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న జానకిరామ్ కి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేయడం చాలా గర్వంగా ఉందని అన్నారు.గౌరవ డాక్టరేట్ అవార్డు అనేది డాక్టరేట్ సంస్థతో ముందస్తు అందించబడిందన్నారు.అవార్డు గ్రహీత డాక్టర్ జానకిరామ్ సిఆర్ అడ్మినిస్ట్రేషన్‌లో డాక్టరేట్ గౌరవనీయుడు డాక్టర్ జానకిరామ్ అందుకని, అటువంటి డిగ్రీలు ఒకరి కరికులం విటేలో ఒక అవార్డుగా జాబితా చేయబడి ఉండి అందించబడిందన్నారు.ఈ గౌరవప్రదమైన డాక్టర్ జానకిరామ్ వినియోగానికి సంబంధించి,ఉన్నత సంస్థల విధానాల గౌరవ డాక్టరేట్ గ్రహీత డాక్టర్ జానకిరామ్ ఇక ముందు నుంచి డా" వారి పేరుకు ముందు వినియోగించడానికి ప్రధానం చేయడం జరిగింది.ఉన్నత సంస్థతో అనుసంధానించి మరింత సేవ చేయడానికి ప్రోత్సహిస్తూ జారీ చేయడం జరిగింది.ఇది వారి ఔన్నత్యానికి సంబంధించినది. విస్తృత సమాజంలో సంప్రదాయం ప్రకారం గౌరవ డాక్టరేట్ గ్రహీత జానకిరామ్ కరస్పాండెన్స్‌లో "డా" శీర్షికను ఉపయోగించడానికి ప్రధానం చేయడం జరిగింది. గ్రహీత సంస్థ మౌఖికంగా, వ్రాతపూర్వకంగా "డా" అని సంబోధించవచ్చు అని అన్నారు. వారి వృత్తి,వ్యక్తిగత జీవితంలో "డా" అని సంబోధించవలెనని తెలిపారు. గౌరవాన్ని స్వీకరించడానికి జానకిరామ్ అర్హత పొందారని తెలియజేశారు.ఇక మీదట మౌఖికంగా, వ్రాతపూర్వకంగా ప్రసంగించడం కొనసాగుతుందని తెలిపారు.గౌరవ ఉపసర్గను జానకిరామ్ ఉపయోగించడానికి ప్రముఖ వ్యక్తుల జాబితాలో చేర్చడమైనందని పేర్కొన్నారు. డాక్టర్ జానకిరామ్ తన జ్ఞాపకాల ప్రక్రియ ఎడిటర్ గా రచయితగా కవిగా,సమాజ సేవకుడిగా ఆయన డాక్టరేట్ పొందారని,ఆయనకు దజన్ల కొద్దీ గౌరవ పురస్కారాలు లభించాయన్నారు.ఆయన కుటుంబం,సన్నిహిత మిత్రులు అందరి వ్యక్తులచే "డా. జానకిరామ్" అని పిలవడానికి ఇష్టపడి..గౌరవ డాక్టరేట్ డిగ్రీలు పట్టా సర్టిఫికెట్ పొందారని తెలియజేశారు. గ్రాడ్యుయేషన్ వేడుకలో జానకిరామ్ కు ప్రధానం చేశారు. గ్రాడ్యుయేట్ల ముందు అంగీకార ప్రసంగం చేయడానికి డాక్టరేట్ గ్రహీత జానకిరామ్ ఆహ్వానించబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమం వేడుక జానకిరామ్ జీవితంలో ముఖ్యాంశంగా ఉంటుందన్నారు.గౌరవ డాక్టరేట్ డిగ్రీ కోసం జానకీరాం నామినేట్ చేయగా అన్ని విషయాలు నిశితంగా పరిశీలించి అర్హుడిగా గుర్తించి డాక్టరేట్ ప్రదానం చేశామని స్పష్టం చేశారు.ఆమోదం పొందే ముందు అనేక కమిటీల ద్వారా అధికారిక ఆమోదం పొందిన తర్వాత మా ఆహ్వానం మేరకు జానకిరామ్ కు డాక్టరేట్ ప్రదానం చేశామన్నారు. సందర్భాను సారంగా జానకిరామ్ కి గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేయబడ్డాయనీ తెలిపారు.ప్రామాణికత ద్వారా సంపాదించిన ప్రామాణికమైన డాక్టరేట్ గా పరిగణించబడుతుందని అన్నారు.గణనీయమైన గౌరవ డాక్టరేట్ డిగ్రీల గ్రహీత జానకిరామ్ కు అకడమిక్ దుస్తులను అందించడంతో గౌరవ గ్రాడ్యుయేట్లు సముచితమైన పూర్తి-దుస్తుల గౌను ధరించి సర్టిఫికెట్ పొందారని తెలియజేశారు. డాక్టరేట్ అవార్డు డిగ్రీని గౌరవంగా పరిగణిస్తారని తెలిపారు. తగిన స్థాయి సాధించిన జానకిరామ్ గారికి శాశ్వతంగా ఇవ్వబడతాయన్నారు.నిర్దిష్ట పరిస్థితులలో జానకిరామ్ నిర్వహించే కార్యాలయ స్వభావం, ప్రవచనం పూర్తి చేయడం రెండింటికీ డాక్టరేట్ అవార్డు డిగ్రీని ప్రదానం చేశామన్నారు. "డాక్టరేట్ అనేది పూర్తి అకడమిక్ డిగ్రీగా పరిగణించబడు తుందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటస్వామి, హర్షవర్ధన్ లు పాల్గొన్నారు.




# ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య..

తాళలేక చెట్టుకు వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామ శివారులోని బెస్త పోచయ్య వ్యవసాయ క్షేత్రంలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది.ఈ మేరకు పోలీసులు కథనం ప్రకారం...నార్లపూర్ గ్రామానికి చెందిన బోయిని రమేష్(35)గత 13 ఏండ్ల క్రితం అతని వివాహం కాగా అతనికి ముగ్గురు ఆడపిల్లలు సంతానం కావడంతో కుటుంబ ఆర్థిక పోషణకు సరిపోక కూలి పని చేస్తూ ఇబ్బంది పడుతుండేవాడని.ఆదివారం రాత్రి ఇంట్లో నుండి వెళ్లిన వ్యక్తి కల్వకుంట గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు.మృతుని భార్య బోయిని భాగ్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.మృతునికి ముగ్గురు చిన్న ఆడపిల్లలు ఉండడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## పోలీసుల అమరవీరులకు నివాళులు..

**రక్తదాన శిబిరంలో పాల్గొన్న నిజాంపేట యువకులు**





**నిజాంపేట,అక్టోబర్21(సూర్యరేఖ)** పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం మెదక్ ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో నిజాంపేట మండల కేంద్రానికి చెందిన యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని అందించారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను మరువలేవని అమరులైన పోలీసులకు నివాళులర్పించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న నిజాంపేట యువకులను పోలీసులు అభినందించారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట గ్రామ యువకులు సిద్ధరాంరెడ్డి, జిపి స్వామి, గరుగులసుధాకర్ ,జీడి చంద్రకాంత్ గౌడ్,వినయ్ గౌడ్, తిరుపతి,బట్ట మహేష్,అర్జున్,తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహకారాన్ని అందించిన బాల్యమిత్రులు..

**ఇబ్రహింపట్నం,అక్టోబర్ 21(సూర్యరేఖ)** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన జలజ భర్త గత కొన్నిరోజుల క్రితం అనారోగ్య కారణంగా మరణించాడు.మృతి చెందిన విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు తన స్నేహితురాలి కుటుంబానికి తమ వంతు ఏమైనా సహాయం చేయాలి అని అనుకున్నారు.స్నేహమంటే బ్రతికుండగా చటపటలేసు కొని తినడం కాదు స్నేహితులు మరణించిన తర్వాత కూడా తన కుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించుకున్న బాల్యమిత్రులు తమతో పాటు చదువుకున్న మిత్రులందరికీ కలుపుకొని తోటి స్నేహితురాలైన జలజ కుటుంబ సభ్యులకు రూ.50 వేలు ఆర్థిక సహకారాన్ని అందించారు.భవిష్యత్తులో కూడా తమ పిల్లల చదువుల విషయంలో ఎలాంటి సహకారం కావాలన్నా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నారని వారికి ధైర్యాన్ని కల్పించారు. తమ బ్యాచ్ లో ఏ ఒక్కరికి ఆపద వచ్చినా సహాయం చేయడంలో ముందుటామని తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**ఇబ్రహింపట్నం,అక్టోబర్ 21(సూర్యరేఖ)** యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీ అనుసంధానమైన కిషన్ పల్లి గ్రామాలలోని చెందిన జాపాల పెద్ద మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గట్టు శ్రీనివాస్ మరణించిన కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కంబాలపల్లి సాయిలు,చెలిమల బాలకృష్ణ, జాపాల నరసింహ,ముదిగొండ రామచంద్రి,జాపాల రాములు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుర్మిద్ద చర్చిలో కృతజ్ఞతార్పణల పండుగ



**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 21 (సూర్యరేఖ)** యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద ఎంబీ కర్మెల్ చర్చిలో స్థానిక సంఘం పాస్టర్ రెవ.కె.దినాకర్ ఆధ్వర్యంలో ఘనంగా కృతజ్ఞతార్పణల పండుగ నిర్వహించారు.ఈ యొక్క కృతజ్ఞతార్పణల పండుగలో సంఘస్తులు,యూత్ సభ్యులు,చక్కటి పాటలతో,ప్రార్థనలతో దేవుణ్ణి ఆరాధించారు.ఆయా స్థలాల్లో స్థిరపడిన వారు కూడా కృతజ్ఞతార్పనల పండుగలో పాల్గొన్నారు.అనంతరం సంఘస్థులను ఉద్దేశించి పాస్టర్ రెవ.దినాకర్ ప్రసంగించారు. క్రైస్తవ,సంఘస్థుల జీవితాల్లో చేసిన మేలులను బట్టి, వారి వారి పంట పొలాల్లో పండిన ఫలాలను దేవునికి తీసుకువచ్చి అర్పించడమే కృతజ్ఞతార్పనల పండుగ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.యేసుక్రీస్తును ప్రతి ఒక్కరూ ఆరాధించాలని అన్నారు.ఏసుక్రీస్తు సమస్త మానవాళికి రక్షకుడని కొనియాడారు. క్రైస్తవ సోదరులు ఏసుక్రీస్తును గూర్చి సువార్తను ప్రకటించాలని చెప్పారు.పరిశుద్ధ గ్రంథం బైబిల్ బతుకు బాటను నేర్పిస్తుందన్నారు.కృతజ్ఞతార్పణల పండుగ సందర్భంగా యేసుక్రీస్తునూ గూర్చి ప్రతి ఒక్కరికి చాటి చెప్పాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఏసుప్రభు చూపిన మార్గంలో నడవాలన్నారు. సంతోషంతో ఇచ్చే వారిని దేవుడు ఎంతో,ఉన్నతంగా ప్రేమిస్తాడని చెప్పారు.అనంతరం సంఘస్థులకు కృతజ్ఞతార్పణల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సంఘస్థులు తీసుకువచ్చిన పండ్లను,ఫలాలను సంఘంలో వేలం వేశారు.ఈ కృతజ్ఞతార్పణల పండుగలో పాస్టర్లు రెవ. బాలరాజ్, జి.ఎఫ్రాహెం, ఈర్మియా, యోబు,జి. రాందాస్,సంఘం పెద్దలు ఏమీమా,సోమలింగం, రామచంద్రి, జోసెఫ్, లక్ష్మయ్య,వెంకటయ్య,కడ్తాల్ సంఘస్థులు,కుర్మిద్ద సంఘస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని..అమలు చేయండి







**మంత్రి దామోదరరాజనరసింహాతో టీయూడబ్ల్యూజే భేటీ..**

**రాజేంద్రనగర్,అక్టోబర్ 21** గత ఐదేళ్ల నుండి రాష్ట్రంలో జర్నలిస్ట్స్ హెల్త్ స్కీం (జి హెచ్ ఎస్) సక్రమంగా అమలుకాక పోవడంతో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అది అమలయ్యేలా పగడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖమంత్రి సి.దామోదర రాజనర్సింహాను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది.మంగళవారం టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీ నైతృత్వంలో ప్రతినిధి బృందం బంజారాహిల్స్ లోని ఆరోగ్యశ్రీ కార్యాలయంలో మంత్రి దామోదర రాజనర్సింహా,రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్.వి.కర్ణన్ లను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చించింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం,ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఈజీహెచ్ఎస్ పథకాన్ని ప్రవేశపెట్టి, హెల్త్ కార్డులు జారీ చేయగా,ఆ పథకం 2019వరకు సక్రమంగా పనిచేసిందని విరాహత్ అలీ తెలిపారు. కారణాలు ఏమిటో తెలియదు కానీ గత ఐదేళ్లుగా వైద్యం కోసం జర్నలిస్టులు కార్పొరేట్ ఆసుపత్రులకెళ్తే హెల్త్ కార్డులను తిరస్కరిస్తున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.దీంతో ఐదేళ్ల కాలంలో వివిధ ప్రమాదాలు,కరోనా కాటు,ఆయా వ్యాధులకు గురై రాష్ట్రంలో దాదాపు 300మంది జర్నలిస్టులు అకాలమరణానికి గురైనట్లు ఆయన తెలిపారు. పథకం అమలుకాక పోవడంతో పలువురు జర్నలిస్టులు అప్పులు చేసి చికిత్స పొందుతున్నట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించి జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతా కల్పించాలని మంత్రి దామోదర రాజానరసింహాను కోరారు.మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్యాణి రాములు,రాష్ట్ర కార్యదర్శులు వరకాల యాదగిరి,కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి,హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్, హెచ్ యుజె అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ లు ఉన్నారు.

**త్వరలో ఉన్నత స్థాయి సమావేశం...**
**- మంత్రి దామోదరరాజనరసింహా**

ఆరోగ్య పథకం విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలుచేసే విషయంలో త్వరలో శాఖా పరంగా ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించి చర్చిస్తామని టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర రాజనరసింహా హామీ ఇచ్చారు.ఈ పథకాన్ని ట్రస్ట్ ద్వారనైనా,థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారనైనా నిర్వహించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు.అధికారులతో సమావేశమై,తదుపరి జర్నలిస్టు, ఉద్యోగ సంఘాల బాధ్యులతో సమావేశం నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## ఎమ్మెల్సీ ఓటర్ల దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్ లో పూర్తి చేయాలి..

**కామారెడ్డి,అక్టోబర్ 21** జిల్లాల్లో ఓటర్ జాబితా సవరణ 2024-25 సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్,టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పనపై జిల్లాల కలెక్టర్ లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు.సమీకృత జిల్లాల సముదాయం కామారెడ్డి నుండి జిల్లా కలెక్టర్, ఆర్డీఓ,సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ...ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్ లో పూర్తి చేయాలని అన్నారు.ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల స్థానానికి లక్ష దరఖాస్తులు, టీచర్ల స్థానానికి 2046 దరఖాస్తులు రాగా,7 వేల పట్టభద్రుల దరఖాస్తులు మాత్రమే విచారణ పూర్తి అయ్యాయని,వరంగల్- ఖమ్మం -నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల స్థానానికి 2730 దరఖాస్తులు రాగా అన్ని పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.పెండింగ్ ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ నమోదు దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ లను ఆదేశించారు.ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ 2024-25 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని,దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని అన్నారు.జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. యువ ఓటర్ల నమోదుతో పాటు దివ్యాంగులు,థర్డ్ జెండర్,సెక్స్ వర్కర్స్ మొదలగు వర్గాలు,ఆదివాసీ,గిరిజనుల ఓటర్ల నమోదు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఓటర్ జాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని ఏ ఒక్కరిని వదల కుండా ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని అన్నారు.అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని,దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం



జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ...1-1-2025 నాటికి 18 ఏళ్లు నిండే ప్రతీ ఒక్కరి పేరును ఓటరు జాబితాలో ఎన్రోల్మెంట్ లను వేగవంతం చేయాలని అన్నారు.అలాగే గ్రాడ్యుయేట్,టీచర్స్ ఎన్రోల్మెంట్ కూడా వేగవంతం చేయాలని అన్నారు.స్వీప్ కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలను సిద్ధం చేయాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కామారెడ్డి ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి,స్వీప్ నోడల్ అధికారి సురేందర్,తహసీల్దార్లు,ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం విక్రయించాలి





**దళాలను నమ్మి మోసపోవద్దు..**
**మండలంలోని పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన**
**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

**నిజాంపేట,అక్టోబర్21(సూర్యరేఖ)** ధర్నాలు చేసే గానీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయని గత ప్రభుత్వం..వరి కోతలు కోయక ముందే కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల పక్షాన్నే ఉంటూ రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజు పల్లి,రజాక్ పల్లి,వెంకటాపూర్ కె,కల్వకుంట, గ్రామాలలో సొసైటీ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వడ్ల కొనుగోలు కేంద్రాలను సోమవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నియోజకవర్గ వ్యాప్తంగా 473 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామన్నారు. ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం సన్నరకం వడ్లు వేసిన రైతులకు 500 బోనస్ అందజేస్తామన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం విక్రయించాలన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.అనంతరం నిజాంపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నసిరుద్దీన్ అన్న మైనోద్దీన్ ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల ఎంపీపీ దేశెట్టిసిద్ధరాములు,వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,ఆర్ఐ గంగాధర్ గౌడ్,సొసైటీ చైర్మన్ లుఅందె కొండల్ రెడ్డి,చప్పేట ముత్యంరెడ్డి,మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి,కొమ్మట సత్యనారాయణ,పంజా మహేందర్, నసీరుద్దీన్,మధుసూదన్ రెడ్డి,వెంకటేష్ గౌడ్, సుప్రభాత రావు,రమేష్ రెడ్డి,రవీందర్ రెడ్డి,లింగం గౌడ్, లక్ష్మణ్ గౌడ్,రామచంద్ర గౌడ్,భాస్కర్ గౌడ్, మసూద్అలీ, మోహన్ రెడ్డి,కాశరాజేశం,ప్రవీణ్ రెడ్డి,బాజా రమేష్, ధర్మనాగరాజు,వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాజు, ఏపీఎం రాములు,కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, మహిళా గ్రూప్ సభ్యులులక్ష్మి, జ్యోతి, స్వప్న,సుధా మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణికి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి...

**జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్**



**ఇబ్రహింపట్నం,అక్టోబర్ 21(సూర్యరేఖ)** అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 17,జిల్లా విద్యా శాఖ 06,రెవెన్యూ శాఖ2,పంచాయతీ శాఖ04, మున్సిపల్ శాఖ04,జీహెచ్ ఎమ్.సి.01 మొత్తం 84 దరఖాస్తులు అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెం డెంట్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### శబరిమలకు పాదయాత్రగా బయలుదేరిన శంకర్పల్లి అయ్యప్ప భక్తులు..



**శంకర్పల్లి,అక్టోబర్ 21(సూర్యరేఖ)** శంకర్పల్లి నుండి శబరిమల వరకు పాదయాత్రను సోమవారం పట్టణానికి చెందిన అయ్యప్ప స్వాములు ప్రారంభించారు.ఈ సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు వేద మంత్రోత్సవాల నిర్వహించి స్వాములకు ఇరుముడి కట్టారు.ప్రశాంత్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష పరులు శబరిమల మహాపాదయాత్రకు బయలుదేరారు. అయ్యప్ప స్వామి ఆలయంలో స్థానిక బిజెపి సీనియర్ నాయకుడు గోవింద్ రెడ్డి అయ్యప్ప స్వాములను కలసి క్షేమంగా వెళ్లిరావాలని కోరారు.పాదయాత్రకు బయలుదేరిన వారిలో సాయి కిరణ్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, ప్రేమ్ గౌడ్,సోనుసింగ్, యశ్వంత్,ప్రవీణ్,వంశీ ఉన్నారు.

### గవర్నర్ కు ఫిర్యాదు చేసిన బిజెపి ఎమ్మెల్యేలు..



**కామారెడ్డి అక్టోబర్ 21(సూర్యరేఖ)** సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ విగ్రహం ధ్వంసం చేసిన ఘటనను నిరసిస్తూ సికింద్రాబాద్ లో ర్యాలీలో హిందూ సంఘాలు కార్యకర్తలపై లాఠీచార్జి చేసి అక్రమ కేసులు పెట్టిన పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు సోమవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి,ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దాన్పాల్ సూర్యనారాయణ గుప్తతో పాటు మెదక్ ఎంపీ రఘునందన్ రావు,మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఉన్నారు.అనంతరం ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పనులకు పాల్పడుతుందని ధ్వజమెత్తారు.

### సీసీ రోడ్డు బిల్లులు రాక అవస్థలు పడుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు...



**అందోల్,అక్టోబర్ 21(సూర్యరేఖ)**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం కాంగ్రెస్ కార్యకర్తలు సీసీ రోడ్లు వేసి కొన్ని నెలలు గడుస్తున్న బిల్లులు రాక కార్యకర్తలు నాన అవస్థలు పడుతున్నారు.ఏడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు బిల్లులు రాకపోవడంతో చేసిన అప్పులు తీర్చలేక మొఖం చాటేసి సొంత ఊర్లు వదిలేసి మారుమూల ప్రాంతాల్లో దాకోవడం జరుగుతుంది.దయచేసి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చొరవ తీసుకొని రాయికోడ్ మండలంలోని కార్యకర్తలకు సిసి రోడ్ బిల్లులు వెంటనే మంజూరయ్యే విధంగా చొరవ తీసుకోవాలని కాంగ్రెస్ కార్యకర్తలు వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరారు.


# రక్తదాన శిబిరం..103 మంది రక్త సేకరణ





**రామయంపేట,అక్టోబర్ 21(సూర్యరేఖ)** పోలీసు అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ,జిల్లా రక్త నిది కేంద్రం,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లైన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయములో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు అమరవీరుల కు నివాళులర్పించారు.ఆ తర్వాత శిబిరంలో రక్తదానము చేసిన రక్తదాతలకు ఫ్రూటీ,పండ్లలను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ, లయన్స్ క్లబ్ రామయంపేట,లయన్స్ క్లబ్ రామయంపేట్ స్నేహబందు, లయన్స్ క్లబ్ చేగుంటలు పాల్గొన్నాయి.ఈ శిబిరంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి,అడిషనల్ ఎస్పి మహేందర్, రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ లయన్ పోడెండ్ల లక్ష్మణ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి లయన్ టి.సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి.జి.శ్రీనివాస శర్మ, మేనేజింగ్ కమిటీ సభ్యులు లయన్ వి.దామోదర్ రావు, లయన్ దేమే యాదగిరి, లయన్ వి.కైలాసం, జలాలుద్దీన్, అశోక్,లయన్ జి.పి స్వామి. లయన్ నాగరాజు లయన్ రాంచంద్రం, లయన్స్ జిల్లాచైర్మన్ నాగరాజులు పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు.103 మంది రక్తదాతలు రక్తదానం చేయడం జరిగింది.కాగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ నుంచి సిఐలు, ఎస్సైలు,కానిస్టేబుల్లు రక్తదానం చేశారు..

# కొల్చారం ఎంపీడీవో కార్యాలయంలో ఖాళీ కుర్చీకి వినతిపత్రాన్ని ఇచ్చి బీఆర్ఎస్ నేతలు







**ప్రజా పాలన ఇదేనా..**

**బీఆర్ఎస్ నేతల నిరసన..**

**కొల్చారం,అక్టోబర్ 21(సూర్యరేఖ)** కొల్చారం ఎంపీడీఓ కార్యాలయంలో ఖాళీ కుర్చీకి మెమోరాండం ఇచ్చి బీఆర్ఎస్ పార్టీ నేతలు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. సోమవారం కొల్చారం మండలంలో ఇందిరమ్మ కమిటీల ఎంపిక లో అవకతవకలను నిరసిస్తూ ఎంపీడీఓకు వినతి పత్రాన్ని ఇచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎంపీడీఓ కార్యాలయనికి వెళ్లారు.నేతలు కార్యాలయనికి వెళ్లిన సమయంలో ఎంపీడీఓతో సహా సిబ్బంది కార్యాలయంలో లేక పోవడంతో కాళీ కుర్చీలు దర్శనం ఇచ్చాయి.దీంతో బీఆర్ఎస్ పార్టీ నేతలు వినతిపత్రాన్ని ఎంపీడీఓ ఛాంబర్ లోని కాళీ కుర్చీకి మెమోరాండం ఇచ్చి విన్నూత రీతిలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నేతలు ఇంద్రసేన రెడ్డి,ముత్యం ప్రవీణ్ కుమార్,ముత్యంగారి సంతోష్ లు మాట్లాడుతూ. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ కార్యాలయాల్లో పాలన పూర్తిగా గాడి తప్పిందని అన్నారు.ఎంపీడీఓతో సహా సిబ్బంది గైర్హాజరు అయ్యి కాళీ కుర్చీలు దర్శనం ఇవ్వడం పై నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు గౌరిశంకర్, సంతోష్ రావు,నరేందర్ రెడ్డి,ముత్యం ప్రవీణ్ ఇంద్రసేనరెడ్డి, వేమారెడ్డి, సంతోష్,నిగొల్ల సత్యనారాయణ, మురళి గౌడ్,పంద్ర వెంకటేశం,రాజా గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, కొమ్ముల యదగౌడ్,బాగారెడ్డి, చిట్యాల యాదయ్య,బీఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..





**సామాజిక మానసిక నిపుణులు దుర్గ**

**రామాయంపేట,అక్టోబర్ 21(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మానసిక నిపుణులు దుర్గ ప్రజలకు సోమవారం అవగాహన కల్పించడం జరిగింది. రామయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడారు. రామాయంపేట పట్టణం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సోమవారం సైకాలజిస్ట్ డాక్టర్ దుర్గా సందర్శించారు.ఈ.మేరకు సైకాలజిస్ట్ డాక్టర్ దుర్గ పలు రోగులను సంప్రదించి వారిని పరిశీలించారు. సాధ్యమైనంత వరకు మత్తు పాన్యాలకు బానిసైన రోగులకు సరైన కౌన్సిలింగ్ ఇచ్చి తగిన మందులు వాడాలని సూచించారు. రోగుల సైకాలజీ ఇబ్బందుల వల్ల ఉత్పన్నమయ్యే ఇబ్బందుల వల్ల ఎలా ఎదుర్కోవాలో వారికి సూచించి మందులను ఎలా వాడాలో ఆమె తెలిపారు. కుటుంబాల విషయాలలో కూడా చాలామంది సైకాలజీ పరంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని,పలు మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని కుటుంబ విషయాలలో అందరు అప్రమత్తంగా ఉండి ఎటు వంటి ప్రలోభాలకు లోను కాకుండా చూసు కోవాలని సైకాలజిస్ట్ దుర్గ రోగులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డాక్టర్ లింబాద్రి సైకాలజిస్ట్ డాక్టర్ దుర్గా,సురేష్,నర్స్ విజయ లక్ష్మి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సందర్శించిన మెదక్ జిల్లా సభ్యత్వ ఇంచార్జ్ మురళీధర్ గౌడ్

**రామాయంపేట,అక్టోబర్ 21(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మెదక్ జిల్లా సభ్యత్వం ఇంచార్జ్ మురళీధర్ గౌడ్ ఆదివారం సందర్శించారు.ఈ సందర్భంగా రామాయంపేట పట్టణ అధ్యక్షుడు భానుచందర్ మాట్లాడుతూ...మెదక్ జిల్లాలో సభ్యత్వ నమోదులో భాగంగా రామాయంపేట మండల వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వం గురించి పరిశీలించారు.ముఖ్య మైన పలు విషయాలపై సూచనలు అందించారు.ఒక బూత్ లో ఒక ఆక్టివ్ మెంబర్ కచ్చితంగా ఉండాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిమ్మనమైన శ్రీనివాస్,రామాయంపేట పట్టణ అధ్యక్షులు భానుచందర్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్,పట్టణ యువమోర్చా అధ్యక్షులు కన్నయ్య కుమార్,బూతు అధ్యక్షులు వినయ్ మహేష్, కొండల్ రెడ్డి,నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ సమేతంగా చూడవలసిన చిత్రం లగ్గం. వేణుగోపాల్ రెడ్డి.



**కామారెడ్డి,అక్టోబర్ 21(సూర్యరేఖ)** కుటుంబ సమేతంగా చూడవలసిన చిత్రం లగ్గం మూవీ అని ప్రముఖ పారిశ్రామికవేత్త చిత్ర నిర్మాత వేణుగోపాల్ రెడ్డి అన్నారు.సాయి రోనాక్ ప్రగ్యా నాగర హీరో హీరోయిన్లుగా నటించిన లగ్గం సినిమా స్పెషల్ షోను సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దర్శన్ థియేటర్లో ప్రదర్శించారు. కామారెడ్డి జిల్లా కామారెడ్డి నియోజకవర్గం బిపేట మండలం జనగామ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సంఘ సేవకుడు సినీ నిర్మాత వేణుగోపాల్ రెడ్డి ఈ చిత్రాన్ని 80 శాతం తన సొంత గ్రామమైన జనగామలో ఈ చిత్రాన్ని చిత్రీకరించారు. అందులో భాగంగానే జనగామ ప్రజలకు ముందుగానే సినిమా చూపించాలని ఉద్దేశంతో స్పెషల్ షో వేశామని వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.కుటుంబ సమేతంగా ఈ చిత్రాన్ని చూసి ఆదరించాలని ఆయన అన్నారు.ఈ నెల 25న ఈ సినిమా విడుదల అవుతుందని తెలిపారు.ప్రజలకు ఒక మంచి మెసేజ్ ఇవ్వాలని ఉద్దేశంతో ఈ చిత్రాన్ని నిర్మించినట్లు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.సాఫ్ట్వేర్ ఉద్యోగస్తులు కుటుంబానికి దూరమైతే ఎంత బాధాకరం ఉంటుందో ఈ చిత్రంలో దర్శకుడు చక్కగా చూపించారని ఆయన వెల్లడించారు.

## ఇబ్రహీంపూర్ ప్రధానోపాధ్యాయునికి ఉత్తమ అవార్డు..



**చేగుంట,అక్టోబర్ 21(సూర్యరేఖ)** చేగుంట మండలం ఇబ్రహీంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు లతాంబరావుకు సోమవారం హైదరాబాదులో శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎక్సలెంట్ టీచర్ అవార్డును ప్రధానం చేశారు.జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఆయనకు ఈ అవార్డును ప్రధాన ఉపాధ్యాయులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ టీచర్స్ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## ప్రమాదవశాత్తు ఆల్టో కారు దగ్ధం



**చేగుంట,అక్టోబర్ 21(సూర్యరేఖ)** ఏసీ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో ప్రమాదవశాత్తు కారు పూర్తిగా దగ్ధమైన సంఘటన చేగుంట మండల కేంద్రంలో సోమవారం జరిగింది.వివరాల్లోకి వెళ్తే ...మెదక్ జిల్లా ఆందోల్ గ్రామానికి చెందిన రాఘవేంద్ర శర్మ చేగుంట లోని తమ సమీప బంధువులు కృష్ణ రఘురామ శర్మ ఇంటికి వచ్చారు.డ్రైవర్ కారును ఇంటి ముందు రైస్ మిల్ ఆవరణలో చెట్టు కింద నిలిపి దిగి కొద్ది దూరం నడిచేలోపు కారులో కస్మాత్తుగా మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది.రామాయంపేట నుండి అగ్నిమాపక యంత్రం వచ్చి మంటలు ఆర్పేలోపే కారు పూర్తిగా కాలిపోవడం జరిగింది.ఈ ప్రమాదం లో సుమారు 6 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపారు.

## హైదర్‌గూడ స్మశానవాటిక అభివృద్ధికి రూ.28 వేల ఆర్థిక సాయం అందించిన కొలన్ సుభాష్‌రెడ్డి



**రాజేంద్రనగర్,అక్టోబర్ 21** రాజేంద్రనగర్ సర్కిల్ లో హైదర్‌గూడలోని స్మశానవాటికకు తన వంతుగా అభివృద్ధి పనులను నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడం జరుగుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోలన్ సుభాష్ రెడ్డి అన్నారు.రూ.28 వేలతో ఏర్పాటు చేసిన హైదర్ గూడ ప్రముఖులందరూ సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో పాల్గొనాలని తెలిపారు. ప్రభుత్వాల మీద ఆధారపడకుండా మన పరిసరాలను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముంద్ర కొమురయ్య,మేడం రామేశ్వరరావు,వనం నరసింహ,బండారు రమేష్, జంగయ్య,సోమారం రాజ్ కుమార్,సోమారం రవి,కే. హరినాథ్,బి.హరినాథ్, కులం సుధాకర్ రెడ్డి,శెట్టిగారి నరేందర్, అశోక్,బాలు, బి.లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో భారీగా పెరిగిన వ్యవసాయ డిగ్రీ కోర్సుల సీట్లు

**భారీగా తగ్గిన ఫీజులు..గుర్తింపు లేని ప్రైవేటు సంస్థలలో చేర్చి విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు..**


**ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**





**రాజేంద్రనగర్,అక్టోబర్ 21** ప్రస్తుత విద్యా సంవత్సరం(2024-25)లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక కోటా కింద అదనంగా 200 సీట్లను బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సులో పెంచుతున్నట్లు ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ప్రకటించారు.ప్రస్తుతం సాధారణ కేటగిరీలో 615 సీట్లు,ప్రత్యేక ఫీజుతో సుమారు 227 సీట్లు ఉన్నాయి.ఈ విద్యా సంవత్సరంలో అదనంగా పెంచిన ఈ 200 సీట్లని ఈ కౌన్సిలింగ్ ద్వారానే భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.దీనితోపాటు ప్రస్తుతం ప్రత్యేక కోటాలో ఉన్న బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సుకు నాలుగు సంవత్సరాలకి కలిపి మొత్తం పది లక్షల రూపాయలు ఫీజు ఉండగా..దానిని 5 లక్షల రూపాయలకు తగ్గించినట్లు ఆయన తెలిపారు.అలాగే ప్రవేశ సమయంలో ఒకేసారి మూడు లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉండగా..దానిని తగ్గించామని రూ.65000 వేలు మాత్రమే చెల్లించే విధంగా నిర్ణయం తీసుకున్నామని, తద్వారా విద్యార్థులకు వెసులుబాటు కల్పించామని వివరించారు. ఇప్పటివరకు సాధారణ సీట్ల ప్రవేశాల కోసం మొదటి విడత కౌన్సెలింగ్ పూర్తయింది. విద్యార్థుల నుంచి ముఖ్యంగా గ్రామీణ విద్యార్థుల నుంచి అనూహ్యంగా డిమాండ్ పెరగడాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా,వ్యవసాయ విద్యకు పెరుగుతున్న డిమాండ్ ను ఆసరాగా తీసుకొని సాంకేతికపరమైన గుర్తింపులేని కొన్ని ప్రైవేటు సంస్థలు లక్షలకు లక్షల రూపాయలు ఫీజులు పెట్టి లేనిపోని మాయమాటలు చెప్పి విద్యార్థులను ఆకర్షిస్తున్నారనీ.. అంతేకాకుండా, వ్యవసాయ డిగ్రీ కోర్సును నడపడానికి కావలసిన కనీస వసతులు,సిబ్బంది కూడా లేకపోయినా కొన్ని ప్రైవేటు సంస్థలు వ్యవసాయ విద్యకు పెరుగుతున్న డిమాండ్ ను ఒక వ్యాపారంగా మార్చుకుని దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన అన్నారు.ఈ నేపథ్యంలో విద్యార్థులని వారి తల్లిదండ్రులు ఇలాంటి గుర్తింపు లేని ప్రైవేటు సంస్థలలో చేర్చి విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా చేయవద్దని ప్రొఫెసర్ జానయ్య సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ అవసరాలను విద్యార్థుల్లో పెరుగుతున్న ఆసక్తిని దృష్టిలో పెట్టుకుని అదనంగా సీట్లు పెంచాలని సోమవారం జరిగిన సమీక్షా సమావేశంలో నిర్ణయించారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న దృష్ట్యా నైపుణ్యంతో కూడిన వ్యవసాయ పట్టభద్రుల సంఖ్య గణనీయంగా అవసరం పడనున్నది.అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో ప్రవేశపెడుతున్న వివిధ కోర్సులతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలకి సంబంధించిన స్వల్పకాలిక కోర్సులను కూడా రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రవేశపెట్టనున్నట్లు ప్రొఫెసర్ జానయ్య తెలిపారు.దీంతోపాటు రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల్లో ప్రస్తుతం వ్యవసాయ కళాశాలలు లేని నిజామాబాద్,నల్లగొండ జిల్లాల్లో కూడా నూతనంగా వ్యవసాయ కళాశాలలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరనున్నట్లు ఉపకులపతి తెలిపారు.అదనంగా పెంచుతున్న సీట్ల వివరాలను యూనివర్సిటీ వెబ్ సైట్ లో రెండు మూడు రోజుల్లో ఉంచనున్నట్లు వివరించారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఉపకులపతి ప్రొఫెసర్ జానయ్య సూచించారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరిస్తాం..





**ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు**

**రాజేంద్రనగర్,అక్టోబర్ 21** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ అన్నారు.సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 7 ఫిర్యాదులు అందినట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు.ఫిర్యాదులలో ఇంజనీరింగ్ విభాగానికి నాలుగు ఫిర్యాదులు.రెవిన్యూ విభాగానికి,పట్టణ ప్రణాళిక విభాగానికి, పారిశుద్ధ్య విభాగానికి ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు వచ్చినట్లు పేర్కొన్నారు.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సాధ్యమైనంత తొందరగా పరిష్కరించాలని అధికారులకు డీసీ రవికుమార్ సూచించారు. ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు సమర్పించే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని డిసి రవికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ జయప్రకాష్, పట్టణ ప్రణాళిక విభాగం ఏసిపి శ్రీధర్,ఈ.ఈ నరేందర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు..







**కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**కొల్చారం,అక్టోబర్ 21(సూర్యరేఖ)** కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఎగుమతులు, దిగుమతుల్లో అలాగే ట్రాన్సుపోర్టు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించిన మూడు రోజుల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జామా అయ్యేలా అధికారులు చూడాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మా రెడ్డి అన్నారు.సోమవారం కొల్చారం మండలంలో సునీతారెడ్డి సుడిగాలి పర్యటన చేసి పిఏసిఎస్, ఐకేపీ,రైతు సేవ కేంద్రాల, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొను గోలు కేంద్రాలను లాంఛనంగా ప్రారంభించారు. కొల్చారం వరిగుంతం,చిన్న ఘనపూర్, రంగంపేట, యెనుగండ్ల, పొత్తంశెట్టిపల్లి, వెంకటాపూర్, వసూరం తండాల్లో కొనుగులు కేంద్రాలను ప్రారంభించి, వరి ధాన్యాన్ని తూకం చేశారు.ఈ సందర్భంగా సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. దళారులను నమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని తీసుకెళ్లి ఆరబెట్టాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయాల చైర్మన్ చంద్ర గౌడ్, కొల్చారం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరీశంకర్ గుప్తా,ముత్యం గారి సంతోష్ కుమార్, కాశీనాథ్, పైతర రవితేజరెడ్డి, తుంకులపల్లి సంతోష్ రావు, మాజీ డిసిసి చైర్మన్ నరేందర్ రెడ్డి, హరిచంద్, వేమారెడ్డి, ప్రభాకర్, ఆర్.బాగారెడ్డి,వివిధ గ్రామాల సొసైటీ చేర్మెన్ లు నాగులూరి మనోహర్, రంగంపేట సొసైటీ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, చిన్నారపు ప్రభాకర్,మన్నే రాములు,మంద నాగయ్య, సీఈఓ పార్థిగారి కృష్ణ,కృష్ణ గౌడ్,నవీన్ యాదవ్,జితేందర్ రెడ్డి,రాములు, నరసింహ రెడ్డి,వినోద్ నాయక్, ఆంజనేయు లు,ఎంపీడీవో కృష్ణవేణి, ఐకేపీ సిబ్బంది సుశిల్వ, పుల్ల బోయేన నర్సింలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే ప్రజల సంక్షేమం సాధ్యం..

**కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి**



**సిద్దిపేట్,అక్టోబర్ 21(సూర్యరేఖ)** కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ రెడ్డి హాజరై దిశనిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేయడం సిగ్గుచేటని,గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి గౌరెల స్కీమ్, మల్లన్న సాగర్,డబుల్ బెడ్ రూమ్ లో అవినీతి జరిగిందని ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రజలకు ఏమి చేయలేదని బీఆర్ఎస్ నాయకులకు చర్చకు సిద్ధమా అని ఎద్దేవా చేశారు.గత ప్రభుత్వం ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వలేదని,కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని,6 గ్యారంటీలు దిశగా ముందుకెళ్తున్నారని పేర్కొన్నారు.మహిళలకు ఉచిత బస్సు,ఉచిత విద్యుత్తు,ఉచిత గ్యాస్ సబ్సిడీ, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా అధ్యక్షుడు కందూర్ ఐలయ్య,ఫ్యాక్స్ డైరెక్టర్ సిర్వోజి నరసింహచారి,కొనాయిపల్లి మాజీ సర్పంచ్ ఋషి, మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య,ఉప సర్పంచ్ కోల ఉపేందర్,కుకునూరుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొంతం కరుణాకర్,చిన్న కిష్టాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి,మంగోల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముష్ణం శీను,ఎండీ అభిద్, తాడూరు రమేష్,తదితరులు పాల్గొన్నారు.


## నవయువ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం..



**రాజేంద్రనగర్,అక్టోబర్ 21** సమాజ శ్రేయస్సులో పోలీసులు ఎంతో కీలకంగా వ్యవహరిస్తారని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ ఆధ్వర్యంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో కాటేదాన్ చౌరస్తాలో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్తూపం చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ...పోలీసులు వారి సేవలు మరువకుండా పని చేస్తారని కొనియాడారు.ఏ శాఖ అధికారులకు అయినా సెలవులు తీసుకుంటారేమో కానీ పోలీసులు మాత్రం తీసుకోకుండా పని చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి,సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్,సంస్కృతిక గోంత్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి..

**తహసిల్దార్ రజనీ కుమారి**



**రామాయంపేట,అక్టోబర్21(సూర్యరేఖ)** రామాయంపేట మండలం తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ మేరకు రామాయంపేట మండల వ్యాప్తంగా భూమి సమస్యలు డబుల్ బెడ్ రూములు తదితర సంబంధిత పది దరఖాస్తులు వచ్చాయని మండల తహసీల్దార్ రజనీకుమారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రామాయంపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో ఉదయం 10.గంటల.నుండి.మధ్యాహ్నము 2.గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు.రామాయంపేట మండల వ్యాప్తంగా ఎలాంటి భూమి వివాద సమస్యలు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్,రెవెన్యూకు సంబంధిత ఎలాంటి సమస్యలు ఉన్న సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాష్ట్రగవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య



**రాజేంద్రనగర్,అక్టోబర్ 21** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య సోమవారం రాష్ట్రగవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI Title -Code :TELTEL 12276 Cell No.9397303326,